# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక






అమలాపురం | సంపుటి : 10 సంచిక : 17 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | ఆదివారం 09 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 17 09-03-2025 Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## సాధికార మహిళ దేశ నిర్మాణంలో కీలకం

### శ్రామిక శక్తిలో స్త్రీల ప్రాతినిధ్యం పెరగాలి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించే దిశగా భారత్ పయనిస్తున్న తరుణంలో దేశ శ్రామిక శక్తిలో మహిళల ప్రాతినిధ్యం మరింత వేగంగా పెరగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అభివృద్ధి ద్వారా భారత్ అభివృద్ధి (నారీ శక్తి సే వికసిత్ భారత్) అన్న అంశంపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. గత 50ఏళ్లలో మహిళలు అనూహ్యమైన రీతిలో పురోగతి సాధించారని చెప్పారు. ఒరిస్సాలో బాగా వెనుకబడిన ప్రాంతంలో సామాన్యమైన కుటుంబంలో జన్మించిన తన ప్రయాణం ఈనాడు రాష్ట్రపతి భవన్‌కు వరకు సాగిందని, భారతీయ సమాజంలో అందరికీ సమాన అవకాశాలు, మహిళలకు సామాజిక న్యాయం వుందనడానికి తన జీవితమే ఒక ఉదాహరణ అని అన్నారు. పిల్లల సంరక్షణ వల్ల మహిళలు తరచుగా సెలవులు తీసుకుంటారని, వారు పనిపై పెద్దగా దృష్టి పెట్టలేరనే భావన మనదేశంతోపాటు ఇతర దేశాల్లోనూ ఉందని, ఇది సరికాదని అన్నారు. పిల్లల పట్ల సమాజానికి బాధ్యత వుందా లేదా అనే ప్రశ్న మనకు మనం వేసుకోవాల్సి వుందన్నారు. కుటుంబంలో

- తరువాయి 2లో..

## కూటమితోనే.. మహిళల.. ఆర్థికాభివృద్ధి



- మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉంది
- ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలు
- ఉపాధి కల్పనకు 24 సంస్థలతో ఒప్పందాలు
- ఎన్ని కాన్పులకైనా ప్రసూతి సెలవులు
- మార్కాపురాన్ని కచ్చితంగా జిల్లా చేస్తా : సీఎం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం వేదికగా మహిళలతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అండగా ఉంటామని సీఎం ప్రకటన



ఒంగోలు, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల బలాన్ని, శక్తిని సూచిస్తుందని అన్నారు.ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- తరువాయి 3లో..



## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: జగన్

### వైఎస్ జగన్ ట్విట్టర్ ద్వారా మహిళలకు శుభాకాంక్షలు



తాడేపల్లి, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీని ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ రోజు మహిళల సాధనలను, శక్తిని, విజ్ఞానాన్ని గుర్తించడానికి మరియు సన్మానించడానికి ప్రత్యేకమైన రోజు. ఈ నేపథ్యంలో, వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) వేదిక ద్వారా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఒకటే నమ్మకం వ్యక్తం చేస్తూ, "మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుంది" అని పేర్కొన్నారు.

**మహిళల అభ్యుదయానికి వైఎస్ జగన్ చేసిన ప్రాధాన్యత**

వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక, మహిళల అభ్యుదయానికి అనేక ప్రాధాన్యతలు ఇచ్చారు. ఆయన అన్నారు, "స్త్రీలు పూజింపబడతారు అనేది నిజమైన విషయం, దానిని నమ్మి చాలా మంచి కార్యక్రమాలు చేపట్టాం". మన ప్రభుత్వ కాలంలో మహిళల సాధికారత కోసం గొప్ప చర్యలు తీసుకున్నట్లు

- తరువాయి 2లో..

## 25న గోదావరి బోర్డు భేటీ.. 'బనకచర్ల'పై చర్చ



అమరావతి మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గోదావరి నదీ యాజమాన్య బోర్డు (%+=వీదీ%) ఈ నెల 25న కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వ అధికారులతో బోర్డు సభ్యులు కీలక అంశాలపై చర్చించనున్నారు.

- తరువాయి 2లో..

## పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన కోర్టు



అమరావతి మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన కోర్టు నటుడు, రచయిత పోసాని కృష్ణమురళికి విజయవాడ కోర్టు ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్‌పై భవానీపురం పోలీసులు ఆయనను కర్నూలు జైలు నుంచి విజయవాడకు తీసుకువచ్చి, నేడు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాదనలు పూర్తయిన తర్వాత, న్యాయమూర్తి పోసాని రిమాండ్‌ను అనుమతిస్తూ తీర్పు వెల్లడించారు. జనసేన నేత శంకర్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పోసాని కృష్ణమురళిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు పరిధిలోనే ఆయనను కోర్టు ఎదుట హాజరుపరిచారు. అయితే, కోర్టులో తన గోడు వెళ్లబోసుకున్న పోసాని, తనపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.

**పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన కోర్టు**

కోర్టులో తన వాదన వినిపించిన పోసాని, ఒకే అంశంపై అనేక ప్రాంతాల్లో కేసులు

- తరువాయి 2లో..




## మానవజాతి మనుగడకు ప్రాణం పోసేది మగువలే

### రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశువర్ధక శాఖ పాడి పరిశ్రమల శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జ్ కె. అచ్చం నాయుడు

అమలాపురం మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువని మహిళా సాధికారత తోనే స్వర్ణాంధ్రప2047 సాధ్య పడుతుందని రాష్ట్ర వ్యవ సాయ సహకార మార్కె టింగ్ పశు సంవర్ధన పాడి పరిశ్రమ మత్స్య శాఖల మంత్రి మరియు జిల్లా ఇన్చార్జ్ కె.అచ్చెన్ననా యుడు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా స్థాయిలో స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ వేడుక లను మహిళలు బాలిక లందరూ హక్కులు సమానత్వం ఇతివృత్తం తో మహిళల ఆర్థిక సా మాజిక పోరాటాలను జాగృతి పెంచే విధంగా ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జాతి మనుగడ కు ప్రాణం పోస్తున్న స్త్రీ లు సామాజిక ఆర్థిక రంగాలలో స్వావలంబనను సాధించా లన్నారు మహిళలు స్వతంత్రంగా ఆర్థిక పరిపుష్టి సాధించి నప్పుడే

- తరువాయి 2లో..

## వైసీపీ 'యువత పోరు' పోస్టర్ విడుదల

### యువత పోరు' పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

అమరావతి మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తోందని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి వంటి కీలక హామీలను చంద్రబాబు ప్రభుత్వం మర్చిపోయిందని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమయ్యారు. 'యువత పోరు' పేరుతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి,

- తరువాయి 2లో..



## మహిళా సాధికారత పేరుతో మోసగిస్తున్నారు

### పిసిసి అధ్యక్షురాలు షర్మిల




అమరావతి మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు.

స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు.

- తరువాయి 2లో..

## సంపాదకీయం

# మండుతున్న ఎండలు

వేసవి ప్రారంభంతోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి మొదటివారానికే తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదై ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాది ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణంలో అత్యంత వేగంగా వస్తున్న ప్రతికూల మార్పులు ప్రాణకోటి మనుగడకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. లాభాలే పరమార్థంగా, స్వార్థమే వికాస లక్షణంగా సాగుతున్న పెట్టుబడిదారీ సమాజపు వికృతతత్వానికి ప్రతిఫలన పర్యవసానాలు ఇవి. ముమ్ముందు కూడా పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవ మనుగడకే తీవ్ర ప్రమాదం ముంచుకొస్తుందన్నది పర్యావరణవేత్తల హెచ్చరిక. ఉసురు తీసే తీవ్ర ఉష్ణోగ్రతలు, ముంచెత్తే వరదలు, వాయు విలయాలూ, మంచుతుపానులు ఇప్పటికే భూగోళాన్ని భయకంపితం చేస్తున్నాయి. విచక్షణను విడచి కొండాకోనల్ని, ఆకుపచ్చ అడవుల్ని స్వాహా చేయటమే లక్ష్యంగా సాగుతున్న స్వార్థపరత్వానికి ఇవి ప్రకృతి మోగించే ప్రమాద ఘంటికలు.

వాతావరణంలో వస్తున్న ప్రతికూల మార్పులు ఎండలు పెరగటానికో, శీతల గాలులు శివమెత్తటానికో, అతివృష్టికో అనావృష్టికో పరిమితం కావు. మానవ మనుగడకు సంబంధించిన అన్ని అంశాల మీదా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కొత్త జబ్బులు ప్రబలటానికి, తీవ్రం కావటానికిబీ పంట దిగుబడులు తగ్గటానికి, శ్రామికుల పనిదినాలు హరించిపోవటానికి, ప్రగతి మందగించిపోవటానికి కూడా కారణమవుతున్నాయి. భూగర్భ జలాలు దారుణంగా అడుగంటి పోయి, తీవ్ర నీటి ఎద్దడిని సృష్టిస్తున్నాయి. సాధారణంగా వేసవిలో తీవ్రంగా వడగాడ్పులు వీచే రోజులు మనదేశంలో ఒకప్పుడు 4 నుంచి 8 ఉంటే, గత సంవత్సరం 37 నమోదయ్యాయి. ఇండియాలో వడగాడ్పుల తీవ్రత ఏడాదికేడాది పెరుగుతోందని ది లాన్సెట్ అధ్యయనం ఇటీవల తెలియజేసింది. వడగాడ్పు మరణాలు పదేళ్లలో 55 శాతం మేర పెరగాయని కూడా నివేదించింది. భవిష్యత్తులో వేడిగాలుల తీవ్రత, సాంద్రత మరింత పెరుగుతాయనిబీ ఉష్ణ తరంగాలు ఉధృతమవుతాయని ఐఐటి బాంబే, ఆస్ట్రేలియాలోని మోనాష్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేసిన పరిశీలన వెల్లడించింది. దక్షిణాసియాలో ఎండల ప్రభావం భారతదేశంలోనే చాలా వేగంగా పెరుగుతోందని కూడా ఆ నివేదిక పేర్కొంది.

మన రాష్ట్రంలో ఎండలు పెరగటానికి ముందే అనేక జిల్లాల్లో నీటిఎద్దడి ఎంత తీవ్రంగా ఉందో వార్తాకథనాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ దుస్థితి ఇంకా తీవ్రతరమవుతుంది. 4,203 గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, 2,665 నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇప్పటికే నివేదించింది. వేసవిలో తాగునీటి కోసం జనం అల్లాడిపోకముందే రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. ఉన్న నీటివనరులు ఎండిపోతే జనం ఊటగెడ్డలపై ఆధారపడడం, కలుషిత నీరు తాగి అనేక రోగాలకు గురి కావడం ఏటేటా ఏజెన్సీలో పునరావృతమవుతున్న దృశ్యం. దరిమిలా గిరిజన ప్రాంతాలకు రక్షిత నీరు అందివ్వటానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. విద్యార్థులకు పరీక్షల కాలం నడుస్తున్నందున వారు తీవ్ర వేడిమి బారిన పడకుండా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉపాధి హామీ కార్మికులకు చట్టప్రకారం తాగునీరు, నీడ వసతులు కల్పించి, 11 గంటలకు ముందే పనులు ముగించాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఏటా ఉపాధి కార్మికులు, వృద్ధులు ఎండలకు బలవ్వడం సంభవిస్తోంది.

అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల బారిన పడకుండా తక్షణ చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో, భూగోళం ఇంతగా మండిపోకుండా దూరదృష్టితో శాశ్వత ప్రణాళిక చేపట్టటం అంతే ప్రధానం. కర్బన ఉద్గారాలను అధికంగా వదిలే అమెరికా, బ్రిటన్ వంటి సంపన్న దేశాలు అలాంటి బాధ్యత నుంచి తప్పించుకొనిపోవడం తీవ్రమైన బాధ్యతారాహిత్యం. వర్ధమాన దేశాలన్నీ పట్టుబట్టి వాటి నుంచి నిధులు రాబట్టాలి. అడవులను నాశనం చేసి, కార్పొరేట్లకు వనరులను దోచిపెట్టే ఉదార విధానాలను మోడీ ప్రభుత్వం విడనాడాలి. ప్రపంచవ్యాప్తంగా కూడా అభివృద్ధి పేరు చెప్పి, పాలకులు, కార్పొరేట్లు విచ్చలవిడిగా సాగిస్తున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపాలి. చెట్టూ పుట్టా, వాగూ వంకా, కొండా కోనా, చెరువూ దొరువూ క్షేమంగా ఉంటేనే భూగోళం ఆరోగ్యకరంగా ఉంటుంది. భూగోళం చల్లగా ఉంటేనే మానవ మనుగడ కూడా తరతరాల పాటు సజావుగా సాగుతుంది. మండే ఎండల తీవ్రతకు ముకుతాడు వేయాలంటే ఈ ఎరుక చాలా కీలకం!

## సాధికార మహిళ దేశ నిర్మాణంలో కీలకం

మొదటి ఉపాధ్యాయురాలు అంటే తల్లేనని మనందరికీ తెలుసు, పిల్లలను చూసుకోవడానికి ఒక తల్లి సెలవు తీసుకుందంటే ఆమె చేసే ఈ ప్రయత్నం సమాజ అభ్యున్నతికి కూడా అని, తన కృషి ద్వారా తన బిడ్డను ఆదర్శప్రాయమైన పౌరుడిగా ఆ తల్లి తీర్చిదిద్దగలుగుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఒక దేశం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే బాలికలకు మరింత మెరుగైన వాతావరణం వుండాలని, అప్పుడే వారు తమ జీవితాల గురించి నిర్భయంగా, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: జగన్

జగన్ తెలిపారు. తన పాలనలో మహిళలకు ఆర్థిక స్వావలంబన, శక్తివంతమైన పాత్రను కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టారు.

**మహిళలకు 50% నామినేటెడ్ పదవులు కేటాయించే చట్టం**

వైఎస్ జగన్ ఒక గొప్ప చట్టం ప్రవేశపెట్టారు. ఇది మహిళలకు 50% నామినేటెడ్ పదవుల కేటాయింపును సమర్థవంతంగా చేస్తుంది. ఇది మహిళల రాజకీయ, ఆర్థిక, సామాజిక, మానవ హక్కుల పరంగా కీలకమైన చర్యగా చెప్పవచ్చు. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో మహిళలకు ప్రత్యేక స్థానం ఇవ్వబడింది. మొదటిసారిగా ఇలా చట్టం అమలు చేయడం మహిళలకు మరింత అధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని కల్పించడానికి దోహదపడుతుంది.

**గిరిజన, దళిత మహిళల పట్ల వైఎస్ జగన్ తీసుకున్న చర్యలు**

గిరిజన, దళిత మహిళల అభ్యుదయానికి కూడా వైఎస్ జగన్ గొప్ప ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఆయన ఈ మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వీరికి డిప్యూటీ సీఎం, హోంమంత్రి లాంటి పెద్ద పదవుల్లో గౌరవాన్ని అందించారు. దాంతో పాటు, ప్రభుత్వంలో ఉన్న అన్ని స్థాయిల్లో కూడా గిరిజన, దళిత మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించడం జరిగింది.

**మహిళల భద్రత కోసం తీసుకున్న కీలక నిర్ణయాలు**

మహిళల భద్రతను పెంచడానికి, ఆయా ప్రాంతాలలో మహిళలపై దాడుల నివారణ కోసం వైఎస్ జగన్ ప్రభుత్వం దిశ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఈ వ్యవస్థ ద్వారా అన్ని రకాల క్రిమినల్ చట్టాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణకు నిరంతరం కృషి చేయబడుతుంది. అలాగే, మహిళల రక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించడం, పోలీసు శాఖలో మహిళా అధికారులు నియమించడం వంటి చర్యలు తీసుకున్నాయి.

**32o పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా**

మహిళలకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు, వారి అభివృద్ధి కోసం వైఎస్ జగన్ 32 పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకాలు మహిళలకు స్వావలంబన, ఆర్థిక స్వతంత్రత, మరియు కుటుంబాలకు సహాయాన్ని అందించడానికి లక్ష్యంగా ఉంటాయి. అందులోనే ముఖ్యమైన వాటిగా సంక్షేమ పథకాలు, రుణాల పంపిణీ, మరియు సబ్సిడీ డబ్బులు ఉన్నాయి.

## 25న గోదావరి బోర్డు భేటీ..

ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని 16 ప్రధాన ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను బోర్డుకు అప్పగించాలనే అంశంపై బోర్డు ప్రత్యేకంగా దృష్టిపెట్టనుంది.

**గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ**

ఈ సమావేశంలో వివాదాస్పదమైన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టును రెండు రాష్ట్రాలు తమవేనని పేర్కొంటుండటంతో ఇది పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో బోర్డు స్పష్టమైన నిర్ణయం తీసుకోవచ్చని, రెండు రాష్ట్రాల అధికారులతో గణనీయమైన చర్చ జరగనుందని అంచనా వేస్తున్నారు.

**ప్రాజెక్టుల పనితీరు, వాటి నిర్వహణ, నిధుల కేటాయింపు**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మొత్తం 16 ప్రాజెక్టుల అనుమతులు, నిర్వహణ బాధ్యతలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. ఇందులో ఏపీకి చెందిన 4 ప్రాజెక్టులు, తెలంగాణకు చెందిన 11 ప్రాజెక్టుల అనుమతులపై వివరాలను బోర్డు సేకరించనుంది. ప్రాజెక్టుల పనితీరు, వాటి నిర్వహణ, నిధుల కేటాయింపు, నీటి పంపిణీ తదితర అంశాలపై కూడా సమగ్రమైన చర్చ జరగనుంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. గోదావరి నదీ జలాల వినియోగంపై వివాదాలు తలెత్తకుండా, సమగ్ర నీటి యాజమాన్య విధానాన్ని రూపొందించే దిశగా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంచాయతీ సత్వర పరిష్కారం కావాలని ప్రజలు కోరుతున్నారు.

## పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన కోర్టు

పెట్టి తనను తరచుగా కోర్టుల చుట్టూ తిప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, ఈ తరహా వేధింపులు తన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని న్యాయమూర్తికి వివరించారు.

**మళ్లీ కర్నూలు జైలుకే తరలింపు**

విజయవాడ కోర్టు రిమాండ్ విధించడంతో, పోసాని కృష్ణమురళిని మళ్లీ కర్నూలు జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ కేసు మరింత దర్యాప్తు అనంతరం తదుపరి విచారణలో కొత్త పరిణామాలు వెలుగు చూడొచ్చని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

## మానవజాతి మనుగడకు ప్రాణం పోసేది మగువలే..

సమాజం అభి వృద్ధి చెందుతుందని తెలిపారు గతంలో మహిళల ప్రాధాన్యత లేదని స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి మహిళలకు ప్రాధాన్యత కలిగిందని నేటి ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో మహిళా సంక్షేమం నూతన పోకడలతో ఎంతో పురోగతిని సాధిం చిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని స్థానికంగా ఆ రోజులలో డొక్కా సీతమ్మ ఎంతో మంది దాతృత్వంతో ఆకలినీ తీర్చి ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిందన్నారు.. అంగన్వా డీలకు గ్రాడ్యుటిని పెంచడం జరిగిందన్నారు మ హిళలు ఆత్మవిశ్వాసం తో స్వేచ్ఛ సమానత్వం కోసం సాగిస్తున్న పోరాటాలను మార్చి 8 మహిళా దినో త్సవం ఉత్తేజపరుస్తుందన్నారు ఇంటి యజమానిగా అమ్మగా అలిగా అక్కగా చెల్లిగా ఆత్మీయత పంచే మాతృ మూర్తి మహిళ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందించే దిశగా వాట్సాప్ గవర్నమెంట్ ను ప్రవేశ పెట్టిందని దీని ద్వారా సుమారు 500 రకాల సేవలు ప్రజలకు ఈ నెల చివరి నాటికి అందుబాటులోకి రాను న్నాయన్నారు జీవనగమనం లో వివిధ సమస్యల ను సహనం ఓర్పుతో ఎదు ర్కొంటున్న మహిళలలో పురుషుల కంటే మానసిక దృఢత్వం అధికమన్నారు మే మాసంలో తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రారంభి స్తామని, మహిళ పేరున విశాలమైన ఆహ్లాదకర మైన గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం సంక ల్పించిం దన్నారు. ప్రభు త్వ విప్ ముమ్మిడివరం శాసన సభ్యులు సుబ్బరాజు మాట్లాడుతూ మహిళా సాధికారత అంశాలన్నింటిలో మహిళలు తమ సత్తా చాటుతున్నారన్నారు. ఏరంగంలోనైనా తాము బలహీనులమని భావన ను దరిచేరనీయ కుండా ఆత్మ విశ్వాసం ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నా రన్నారు స్థానిక శాసనస భ్యులు ఏ ఆనందరావు మాట్లాడుతూ మహిళ లేకుంటే సృష్టి జననం గమనం లేదన్నారు. స్త్రీల హక్కుల గురించి ఆనాడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాలు సాగించారని తదుపరి స్వర్గీ య ఎన్టీఆర్ స్త్రీల అభ్యు న్నతికి పాటుపడ్డారని 1996 నుండి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు ద్వారా చంద్రబాబు నాయుడు మహిళల సంక్షే మానికి పెద్దపీట వేశారన్నారు మహిళలే మానవాళి ప్రగతికి ఊతమిస్తున్నారని స్త్రీ మేధాపరంగా మానసికంగా ఆధ్యాత్మికంగా పురుషులకు సమఉజ్జి అన్నారు ఎమ్మెల్సీ ఐ వీ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళా సాధికారత, సమాన హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమించా లని హితవు పలికారు అమ్మ లందరికీ శుభాభినందనలు తెలిపారు ఎమ్మెల్సీ బి ఇజ్రా యిల్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ%శీ% చారిత్రాత్మక మైనదని, ప్రతి పురుషుడు విజయం వెనుక మహిళలు కీలక పాత్ర పోషించార న డంలో అతిశయోక్తి లేద న్నారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న సముచిత భావాలు పూర్తిగా తొలగి పోవాలన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులకు శు భాకాంక్షలు తెలిపారు. మహిళల పట్ల మన ఆలోచన ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు మహిళలు ప్రభు త్వాలు ప్రవేశపెట్టిన ఎంఎస్ఎమ్ఈ ఇండ స్ట్రియల్ పార్క్ వంటి విధానాల ద్వారా పారి శ్రామికవేత్తలుగా ఎదుగుతూ స్థానికంగా ఉన్న కొబ్బరి ఆక్వా ఉత్పత్తులు ముడి సరుకు విలువ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుకుని పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఇందుకు ప్రభుత్వ పరంగా ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కె టింగ్ పరిశ్రమలు ఏర్పాటుకు రాయితీలతో కూడిన పెట్టుబడులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ నుంచే మహిళల హక్కుల పట్ల అవగాహన పెరగాల్సిందని మహిళల హక్కుల పట్ల ప్రశ్నించే తత్వం, పోరాడే తత్వాలను అలవర్చుకోవాలని సూచిం చారు. మహిళలు వారికి ఉన్న ప్రాథమిక హక్కుల పట్ల ముందుగా అవగాహన పెంచుకొని వాటి సాధనకు ముందుకు రావాలన్నారు. సమాజ నిర్మాణంలో సగభాగ మైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని ఇదే నినాదంతో ఐక్యరాజ్యసమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోందన్నారు సమాజంలో మహిళలు ఆత్మ గౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకొని నిరంతర జీవ నాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించు కోని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంత రిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తు న్నారన్నారు మానవ వనరుల సంపూర్ణ విని యోగంలో వీరి పాత్ర కూడా ఎంతో ఉందని, ఏ రంగం లోనై నా ఉన్నత శిఖరాలను చేరు కుని పురుష శక్తికీ తామే మీ తీసిపోమని చాటి చెబుతు న్నారన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజ యాలు సాధిస్తున్నార న్నారు. ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మను గడే లేదని ఆమె స్పష్టం చేశా రు. మహిళా సాధికారత అనేది నాణ్యమైన జీవితానికి దారితీసే అన్ని రంగాల నిర్ణయాత్మక ప్రక్రియలో మహిళల భాగస్వామ్య శక్తిని సూచిస్తుందన్నారు. మహిళా సాధికారత అన్నది వారి ఆలోచనలు, హక్కులు, నిర్ణయాలు, చర్యల యొక్క అన్ని అంశాలలో స్త్రీలను స్వతంత్రంగా మార్చే ప్రక్రియన్నారు మహిళా సాధికారత సమాజంలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుం దన్నారు. కుటుంబం, సమా జం అభివృద్ధి చెందడానికి మహిళా సాధికారత అవసరమని భారత రాజ్యాంగం ప్రకారం సమా నత్వ హక్కుచట్టం భారత దేశంలోని మహిళ లకు సాధికారత కల్పించ డం లో సహాయపడుతుందన్నారు. మహిళ సాధికారత అన్నది మహిళలకు ఉపాధి, విద్య , ఆర్థికాభివృద్ధికి సమాన అవ కాశాలను కల్పిస్తుందన్నా రు. విద్యా వంతులైన స్త్రీలు జీవితం లో చక్కటి అవ గాహనతో నిర్ణయాలు తీసుకో గలుగుతారని, మహిళలకు సాధికారత కల్పించడం లో విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంద న్నారు భారత ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడావో' ఉజ్వల పథకంమహిళా శక్తి కేంద్రాలు వంటి మహిళలకు సాధికారత కల్పిం చే వివిధ పథకాలను ప్రారంభించి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధ నల ఉత్సవంగా అంతర్జాతీ య మహిళా దినోత్సవం నిర్వహించుకుంటున్నారని తెలిపారు. మహిళల రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా ఈ దినోత్స వాన్ని నిర్వ హించుకోవడం జరిగిందన్నారు. సమాజ అభివృద్ధిలో పురుషుల తో పాటు సమానంగా మహిళలు కూడా సహాయపడుతున్నా రన్నారు ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్స హించడానికి, వారి హక్కు ల గురించి మహి ళలకు అవగాహన కల్పిం చడానికి అంతర్జాతీయ మహి ళా దినోత్సవ%శీ% దోహదపడు తోందన్నారు. ఆర్డీవో కే మాధవి మాట్లాడుతూ మహిళలు తల్లిగా భార్యగా కుటుం బం ఉన్నత స్థితికి చేరుకోవడంలో ఎంతో తోడ్పాటు అందించారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలో ఉన్నత శిఖ రాలను అందుకుంటున్న వారిలో మహిళలు కూడా ఎక్కువ మంది ఉన్నారని గుర్తు చేశారు. మగవారి కంటే మహిళలు శారీరకంగా మానసికంగా ఎంతో దృఢ త్వాన్ని కలిగి ఉంటారని ఆమె స్పష్టం చేశారు డి ఆర్ డి ఏ ద్వారా 650 గ్రూపులకు బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి కింద రూ 130 కోట్లు రుణాలు, ఏడు మండల మహిళా సమైక్యలకు సిఐఎఫ్ నిధి కింద రూ 1.05 కోట్లు, పీఎం అజయ్ పథకం ద్వారా 83 మంది లబ్ధి దారులకు రూ 1.40 కోట్లు, మెప్మా ద్వారా 81 గ్రూపులకు రూ 7.03 కోట్లు, విశ్వకర్మ యోజన ద్వారా 80 మంది లబ్ధి దారులకు రూ 80 లక్షలు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 10 మంది లబ్ధిదారులకు రూ 3.88 కోట్లు, కుట్టు శిక్షణ కార్య క్రమానికి గాను 3,2 43 మంది లబ్ధిదారులకు రూ. 8.11 కోట్లు, చేనేత ముద్ర రుణాలు 28 మంది లబ్ధిదారులకు రూ 14 లక్షలు, 60 మంది లబ్ధిదారులకు ముద్ర స్టాండప్ రుణాలు రూ 3 కోట్లు మేర ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులు, ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం గడుస్తున్న పారిశ్రామిక వేత్తలను వివిధ రంగా లలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మహిళా అధికారులకు ప్రశంసా పత్రం మెమొంటో తో సత్కరించారు. చివరిగా వివిధ శాఖలు తమ తమ అభివృద్ధి కార్యక్ర మాలకు అద్దం పట్టే విధంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు అధికారులు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు, ఎమ్మెల్సీ కె సూర్యనారాయణ రావు, కొత్తపేట ఎమ్మెల్యే బి సత్యానందరావు, అమూడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణ బాబు డిఆర్ఓ రాజకుమారి ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్ పరిశ్రమల కేంద్రం జిఎం పీకే పీ ప్రసాద్ వివిధ శాఖలకు చెందిన అధికారులు వికాస మేనేజర్ జి రమేష్ సిడిపిఓలు మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.త

## వైసీపీ 'యువత పోరు' పోస్టర్ విడుదల

నిరసన కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ క్రమంలోనే 'యువత పోరు' పోస్టర్‌ను వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి నేడు ఆవిష్కరించారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ%ఔ% వచ్చే మార్చి 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద 'యువత పోరు'లో భాగంగా భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. "యువత హక్కులను హరించడం మానుకోని ఈ ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా అందకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అందలేదు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా యువతను నమ్మక ద్రోహం చేసింది" అని వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా విమర్శించారు.

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీవ్ర విమర్శలు**

చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తోందని వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 17 మెడికల్ కాలేజీలు స్థాపించారని, వాటిలో ఐదు ఇప్పటికే ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను కార్పొరేట్ ప్రైవేటీకరణ వైపు మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని, ఇది విద్యార్థులకు తీరని అన్యాయం అని చెప్పారు. "మంచి వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు ఆ విద్యా సంస్థలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో ప్రైవేటీకరణ వల్ల సామాన్యులకు తీవ్ర నష్టం జరుగుతుంది. దీనిని ఏ మాత్రం సహించబోమని, మెడికల్ విద్యను ప్రైవేట్ చేయాలనే కుట్రను అడ్డుకుంటామని స్పష్టం చేస్తున్నాం" అని ఆయన హెచ్చరించారు.

**'యువత పోరు' విజయవంతం చేద్దాం**

కూటమి ప్రభుత్వ మోసాలను బయట పెట్టడానికి 'యువత పోరు' నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని ప్రభుత్వానికి గట్టి సందేశం ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. "ఇది యువత భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. మౌనంగా కూర్చొని చూస్తే ప్రభుత్వాలు యువత హక్కులను కాలరాస్తాయి. అందుకే, మన హక్కుల కోసం ఉమ్మడిగా పోరాడాలి" అంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, ప్రభుత్వాన్ని తట్టిలేపేందుకు ప్రణాళిక సిద్ధమవుతోందని వెల్లడించారు.

**'యువత పోరు' క్యాంపెయిన్ ప్రారంభం**

వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి నేడు 'యువత పోరు' అనే క్యాంపెయిన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ క్యాంపెయిన్ యూత్ విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యువత మధ్య అవగాహన పెంచడం, మరియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం లక్ష్యంగా ఏర్పాటయ్యింది. వైవీ సుబ్బారెడ్డి, "మార్చి 12న అన్ని జిల్లాల్లో ధర్నాలు చేపట్టి, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం" అని ప్రకటించారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు నిరుద్యోగ భృతి**

వైసీపీ నేతలు ఈ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, యువతను మోసం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం, ప్రభుత్వాన్ని నిర్లక్ష్యంగా నిర్వహించడం యువతకు నిరాశను కలిగించింది. వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తాం" అని చెప్పారు.

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ**

'యువత పోరు' క్యాంపెయిన్‌లో మూడవ ప్రధాన అంశం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేయడం. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు, చంద్రబాబు ప్రభుత్వం, జగన్ హయాంలో మెడికల్ కాలేజీలలో విపరీతమైన మార్పులు తీసుకువస్తున్నదని. జగన్ ముఖ్యమంత్రి అయ్యే ముందు, 17 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించారు, కానీ చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు వాటిని ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నిస్తుందని వారు అంటున్నారు. వైసీపీ నేతలు, ఈ పోరాటంలో యూత్ భాగస్వామ్యం పెరిగితే, ముఖ్యంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి తేవడానికి ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. "మేము కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ మాత్రమే కాక, నిరుద్యోగ భృతి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం," అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

## మహిళా సాధికారత పేరుతో మోసగిస్తున్నారు

అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. ఓటు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్ట్రాక్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. గడిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు.



# ‘కూటమి’తోనే మహిళల ఆర్థికాభివృద్ధి

(మొదటి పేజీ నుంచి)







నాయుడు తొలుత మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, మాతృసమానులైన మహిళామణులకు శుభాకాంక్షలు చెప్పారు. మహిళా దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ కాదు... ఇది సమాజ బాధ్యత అని ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. తాజాగా 2025- 26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. అలాగే ‘దీపం 2’ స్కీమ్ కింద 90.1 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నాడు మహిళలు భారతదేశంలో పారిశ్రామికవేత్తలుగా ముందడుగు వేస్తున్నారని అలాగే ఆంధ్ర రాష్ట్రంలోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు ప్రతి గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళ తమ ప్రాంతంలో ఉన్న చిరు వ్యాపారాల స్థాయి నుండి పెద్ద పరిశ్రమలు స్థాపించే స్థాయి వరకు చేరుకునే దశలో ప్రభుత్వం తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహం అందజేస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు నేటి మహిళలు రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారని అయితే వారిని వ్యాపార రంగంలో కూడా రాణింప చేసేందుకు 24 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందని వివరించారు. ఔత్సాహికులైన వారందరినీ గుర్తించి వారికి తగిన ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వ్యాపారంలో మెలుకువలను ఇప్పించే విధంగా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరచగలమని అన్నారు అరకు కాఫీ కి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తెచ్చి ప్రతి ప్రాంతంలో కాఫీ అవుట్లెట్లను ఏర్పాటు చేయాలనే సంకల్పించామన్నారు. డ్వాక్రా మహిళలు వాణిజ్యవేతలుగా మారితే ఉన్నత విద్యను అభ్యసించిన వారు వివిధ రంగాలలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో ఉద్యోగ అవకాశాలు పొంది మగవారికి సాటిగా ఈ పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు తీపికబురు అందించారు. ఎంతమంది పిల్లలున్నా ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకే ప్రసూతి సెలవులు ఉండగా, ఇప్పటి నుంచి ఎంతమందికైనా హాలిడేస్ ఇస్తామన్నారు. గతంలో అధిక సంతానం వద్దని తానే చెప్పానని, ఇప్పుడు పిల్లలు కనాలని చెబుతున్నట్లు వెల్లడించారు. అలాగే ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తామని సీఎం పేర్కొన్నారు.ప్రభుత్వ సేవల వినియోగం కొరకు వాట్సప్ పోర్టల్ ను వినియోగించుకోవాలని కోరారు అదేవిధంగా ఆన్లైన్ ఆప్లైన్లో విద్యాభ్యాసాన్ని విద్యార్థులు కొనసాగించాలని సూచించారు నిరక్షరాస్యత తగ్గించడానికి మగువలు ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలతో ముఖాముఖిగా చర్చలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు మహిళలను వేదికపై ఆహ్వానించి వారి ఆలోచన విధానాలను తెలుసుకున్నారు .వెంటనే వారి సందేహాలను నివృత్తి చేసే క్రమంలో సంబంధిత సంస్థల ప్రతినిధుల ద్వారా మహిళలకు వారు నిర్వహించాలనుకున్న వ్యాపారం మరియు వ్యాపార అభివృద్ధి గురించి తగు వివరాలను తెలియజేసేలా కార్యక్రమం నిర్వహించారు ఈ సంవత్సరం నుండి రాష్ట్రంలో లక్ష మందిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం ముందున్న కర్తవ్యం అని చంద్రబాబు అన్నారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన తను తన తల్లి తండ్రులు అనుభవించిన కష్టాలు ఇబ్బందులను గుర్తించి తాను రాజకీయాల్లోకి వచ్చిన తరువాత మహిళా మణులకు అలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే నిర్ణయంతో వంట గ్యాస్ పంపిణీ పొదుపు సంఘాల ఏర్పాటు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామన్నారు నేడు మగవారితో పోటీగా విద్యార్థుల సైతం సైకిళ్లు అందజేసి ప్రోత్సహిస్తున్నామన్నారు.మహిళలకు వర్క్ ఫ్రం హోం అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తద్వారా మహిళలు కుటుంబాన్ని చూసుకుంటూనే ఉద్యోగులుగా కొనసాగవచ్చునని అన్నారు. ఆడబిడ్డలు అంటే విలాస వస్తువులు కాదని వారి జోలికి ఎవరైనా వస్తే అదే చివరి రోజు అవుతుందని అందుకే యాప్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు బాలికలు మహిళల సంరక్షణ తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు వివరించారు రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు రూపుమాపేందుకు కృషి చేస్తామని ప్రకటించారు ఈ కార్యక్రమంలో మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకుని వాడికి తగిన రీతిలో సూచనలు సలహాలు అందజేశారు .స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ ముందుకు వచ్చి తమతో ముఖాముఖి చర్చించడం పట్ల కార్యక్రమానికి హాజరైన మహిళల్లో అత్యంత ఉత్సాహం ఆనందం కలిగించాయి.ఈ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలతో పాటు ముఖ్యమంత్రికి నేరుగా వివరించడం, అన్ని ప్రశ్నలకు చంద్రబాబు ఇచ్చిన సమాధానంతో ఆయన సమయస్ఫూర్తి పట్ల అభినందనలు వెల్లువెత్తాయి.ఈ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఓ మహిళా ప్రతినిధి చంద్రబాబు నాయుడు గారి చక్కని చిరునవ్వు ఆరోగ్య రహస్యాలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ మితమైన సమతుల్యమైన ఆహారంతో పాటు చక్కటి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించుకోవడం కఠిన బద్ధంగా అనారోగ్యాలకు దారి తీయని ఆహారాన్ని తీసుకోవడం వల్ల మనం ఆరోగ్యంగా ఉండగలమని ముఖ్యంగా ఆరోగ్యం ఆనందం ప్రశాంతత అనే అంశాలు ముఖ్యంగా మన జీవనశైలికి తోడ్పడతాయని చంద్రబాబు వివరించారు.ఈ కార్యక్రమం ముగింపులో జాతీయ రాష్ట్ర స్థాయిలో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రతినిధులకు సీఎం చంద్రబాబు చేతులు మీదుగా సన్మానించారు.

**మార్కాపురాన్ని కచ్చితంగా జిల్లా చేస్తా : సీఎం**

మార్కాపురం జిల్లాపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మహిళలతో సీఎం ముఖాముఖి మాట్లాడారు. ఈక్రమంలో ఓ యువతి మార్కాపురాన్ని జిల్లా చేయాలని కోరారు. ‘ఇక్కడ ఎవరికీ రాని ఆలోచన నీకు వచ్చింది. నీకు ఓటు హక్కు లేదంటున్నావ్. ఓటేయకుండానే డిమాండ్ చేస్తున్నావ్. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తా. నీ కోరిక మేరకు ఇక్కడ పీజీ సెంటర్ పెడతా’ అని చంద్రబాబు ప్రకటించారు.

**వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించింది నేనే పూర్తి చేసేది నేనే-**

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో దశాబ్దాలుగా ఈ ప్రాంత వాసుల కల వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించింది తనేనని త్వరలో పూర్తిచేసి రైతులకు సాగు త్రాగునీరు అందించే బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు పశ్చిమ ప్రాంతంలోని దుర్భిక్ష పరిస్థితులను అంచనా వేసిన తాను ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వెళ్లామని ప్రాజెక్టు పనులు శరవేగంతో జరుగుతున్న సమయంలో ప్రభుత్వం మారడం వైసిపి అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టు పనులను పూర్తిగా పక్కన పెట్టారని చంద్రబాబు అన్నారు అందువల్ల ఈ ప్రాంతవాసుల విశాల దశాబ్ద కోరిక నెరవేరాలేదన్నారు అయితే అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయకపోగా ఎన్నికల ముందు హడావుడిగా ప్రాజెక్టును పూర్తి చేసినట్లు ప్రకటించి నీటిని విడుదల చేసి నట్లు హడావుడిగా ప్రారంభ కార్యక్రమాలను నిర్వహించారు అయితే నేటికీ వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు ప్రజలకు సాగు తాగునీరు అందలేదు తప్పుడు ప్రచార ఆర్భాటంతో ప్రజలను తప్పుదోవ పట్టించిన జగన్మోహన్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పారని చంద్రబాబు అన్నారు ప్రజల ఆకాంక్షలను గుర్తించి ఈ ప్రాంతానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు అంతేకాక మార్కాపురం ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి ఎక్కడ ఉన్నావ్ వెనుకబాటుతనాన్ని నిర్మూలించడానికి తగిన ప్రణాళికలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు

# శక్తి యాప్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు





ఒంగోలు, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన శక్తి యాప్ను సీఎం చంద్రబాబు శనివారం ఆవిష్కరించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరుగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం శక్తి యాప్ను ఆవిష్కరించారు. ఉమెన్స్ సేఫ్టీ, మిస్సింగ్ చిల్డ్రన్, నైట్ షెల్టర్ లాంటి 13 రకాల ఫీచర్స్తో మహిళా రక్షణ కోసం ఈ యాప్ రూపొందించడం జరిగిందని అధికారులు సీఎంకు వివరించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా కూటమి కానుకలు

**ప్రకటించిన చంద్రబాబు నాయుడు - మహిళా ఆర్థిక స్వావలంబనకు పలు పథకాలు- చంద్రబాబుకు మహిళల నీరాజనాలు**

ఒంగోలు, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురంలో శనివారం నిర్వహించిన సభ పలు రికార్డులకు వేదిక అయింది. ఈ సందర్భంగా రూపొందించిన కార్యక్రమాలు అతివల శక్తి సామర్థ్యాలను చాటి చెప్పనున్నాయి. ప్రారంభించే పథకాలు వారి ఆర్థిక భద్రతకు భరోసాగా నిలవనున్నాయి.

**ఒకేరోజు మూడు లక్షల ఆర్డర్లు**

రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళలు జూట్ బ్యాగులు, పచ్చళ్లు, మిర్చి పొడులు, చిరుధాన్యాల ఉత్పత్తులకు సంబంధించిన స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటుచేసుకొని విక్రయాలు మొదలుపెట్టారు. ఆన్లైన్ వేదికగా వీటిని విక్రయించేలా, ఎసోచ్కి సభ్యులే కొనుగోలు చేసేలా(ఫర్ ద ఉమెన్, బై ద ఉమెన్ సెర్ప్, మెప్మా అధ్వర్యంలో వావజెస్ (డబ్ల్యూవోడబ్ల్యూజేఈఎన్ఏ) యాప్ని ప్రత్యేకంగా రూపొందించారు. ఓఎన్డీసీ(ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) ఆన్లైన్ ప్లాట్ఫారం ద్వారా వచ్చిన మూడు లక్షల ఆర్డర్ల డెలివరీని ముఖ్యమంత్రి చంద్రబాబు బటన్ నొక్కి ఇక్కడి నుంచే ప్రారంభించారు

**మగువలకు ఎస్ఎంఈ రుణాలు**

లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇందుకుగాను అతివలకు ఎంఎస్ఎంఈ కింద రుణాలు అందించి కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహిస్తోంది. తద్వారా స్వయం ఉపాధి పొందుతూ మరికొందరికి బతుకుదెరువు చూపనున్నారు. ఈ కార్యక్రమం కూడా శనివారం నుంచి అమలు అయ్యింది. లి చేతికి రూ. 1.800 కోట్లు ఎన్హెచ్కి సభ్యుల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గల మహిళలకు బ్యాంకు లింకేజ్ ద్వారా సెర్ప్ ప్రతినిధుల సమక్షంలో రూ.1,800 కోట్లకు పైగా విలువైన చెక్కును సీఎం పంపిణీ చేశారు.

**విజేతలకు సన్మానాలు**

స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా నిరుపేదలైన మహిళలను రూ లక్షాధికారిణులను చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ చేయూతతో రాష్ట్ర వ్యాప్తంగా అతివలు పలు పరిశ్రమలను స్థాపిస్తున్నారు. వీరిలో విజయవంతమైన వంద మందిని సెర్ప్ ఆధ్వర్యంలో సీఎం సన్మానించారు.

**50 మందికి ఈవీ వాహనాలు**

మెప్మా అధ్వర్యంలో జిల్లాలో గుర్తించిన 50 మంది మగువలకు స్వయం ఉపాధి యూనిట్ల పంపిణీలో భాగంగా ఈవీ వాహనాలు అందజేయనున్నారు. వినియోగదారుల కోరిక మేరకు ఒంగోలు త్వరలో ర్యాపిడో సేవలు అందుబాటులోకి రానున్నాయని, సీఎం సమక్షంలో ఏంయూవోలు చేసుకుంటారని, మహిళా రైడర్లను ప్రోత్సహించడానికి పది మందికి ఈవీ- ఆటోలు, 20 మందికి ఈవీ-బైక్ ను సీఎం చంద్రబాబు నాయుడుచేతుల మీదుగా అందజేశారు. ‘సౌందర్య’వతులకు పట్టాలు వివాహాలు, శుభకార్యాల వేళ ఇంటి వద్దే బ్యూటీషియన్ సేవలు అందించేలా పట్టణాల్లో సర్వీస్ ప్రొవైడర్లను అందుబాటులోకి తెస్తున్నారు. జిల్లాలో రెండు వందల మందిని ఎంపిక చేసి మొదటి విడతలో వంద మందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు ధ్రువపత్రాలు అందజేశారు.

**ప్రోత్సాహకాలు.. ఒప్పందాలు:**

సెర్ఫ్ అధ్వర్యంలో స్త్రీనిధి, సేంద్రియ ఎరువులతో పంటలు పండిస్తున్న మహిళా రైతులకు సన్మానంతో పాటు వంద మంది చేనేత మగువలకు యార్న్ ప్రోత్సాహకాలు, పథకం కింద లబ్దిదారులకు ఎంఎస్ఎంఈ రుణాలను సీఎం చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు

- అంగన్వాడీ కార్యకర్తలకు జీవో అందజేశారు.
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన శక్తి యాప్ ఆవిష్కరించారు.
- ఎన్హెచ్సీ సభ్యుల ద్వారా సంచార వాహనమైన చేనేత రథం ప్రారంభించారు.
- మెప్మా అధ్వర్యంలో హెూం ట్రైయాంగిల్, ర్యాపిడో, అశా ఫౌండేషన్(నాట్స్- ఎస్ఏటీఎస్ స్కీం), సెర్ఫ్ ఆధ్వర్యంలో ఫ్లిప్కార్ట్, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్మెంట్ (సీసీడీ), క్యాటలిస్ట్ మేనేజ్ మెంట్ సర్వీసెస్, ఆలీప్ సంస్థలతో ఎంవోయూ. వంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రకాశం జిల్లా మార్కాపురం జాతీయ మహిళా దినోత్సవ వేడుకల వేదిక నందు గతం కంటే భిన్నంగా మహిళ ఆర్థిక స్వలంబన పథకాలకు అంకురార్పణ జరిగాయి . పలు మహిళా సంఘాలు, వాణిజ్య సంస్థలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు అక్కడున్న మహిళలతో కలిసిపోయి పలు వివరాలను అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు అందజేశారు అలాగే మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్న వేళ తమ సహకారం పూర్తిగా ఉంటుందని వారిని అభినందిస్తూ స్ఫూర్తిగా నిలిచారు

**భువనేశ్వరి కోసం పట్టుచీర కొన్న సీఎం చంద్రబాబు**

మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ను సీఎం చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఇందులో భాగంగా మహిళలు ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ స్టాల్ను సందర్శించి అందులోని ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందులోని ఒక చీర సీఎం సతీమణి నారా భువనేశ్వరికి బాగుంటుందని చెప్పగా సీఎం ఆ చీరను రూ.25వేలు పెట్టి కొన్నారు.

**మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించిన సీఎం**

ఏపీ సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించారు. అక్కడ నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాల్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన ‘శక్తి యాప్’ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

























తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
ఆదివారం 09 మార్చి 2025

# గోడిలో ఉచిత వైద్య శిబిరం....



**అల్లవరం, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం మండలం గోడి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు ఆధ్వర్యంలో కిమ్స్ మరియు మెడ్ యునైటెడ్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుశీల పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేసి వైద్య సలహాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాంద్రేగుల వాణి అచ్యుతం, పంచాయతీ పాలకవర్గ సభ్యులు దొమ్మేటి ముత్యాలు, కడలి సీతమహాలక్ష్మి, గాలి సీతాదేవి, మంగం నాగేశ్వరావు, బట్టెలంక బెతాలుడు, పొలమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**అల్లవరం, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో గ్యారేజీలో ఆర్టీసీ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి డాక్టర్ వి.శారద గైనకాలజిస్ట్ రోహిణి హాస్పిటల్ అమలాపురం వారు విచ్చేసి మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని, మహిళలకు ఉన్నత విద్యతో సాధికారత లభిస్తుందని తెలిపారు. జిల్లాలోని నాలుగు డిపోల నుంచి ఉత్తమ మహిళా ఉద్యోగులను నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి, రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కరరావు, రాజోలు డిపో మేనేజర్ శ్రీమతి ధనమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్ గంగుమళ్ల రామలక్ష్మి దేవి, అసిస్టెంట్ మేనేజర్లు ప్రతిమాకుమారి, అచ్యుతాంబ, ఓ.పీ.ఆర్.ఎస్ సూపర్వైజర్ వరహాల బాబు, నాలుగు డిపోల సూపర్వైజర్లు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజోలులో ఘనంగా మహిళా దినోత్సవం

## సర్పంచ్ రేవు జ్యోతి కి సన్మానం



**రాజోలు, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ఉప సర్పంచ్ పామర్తి రమణ ఆధ్వర్యంలో సర్పంచ్ రేవు జ్యోతి కి సాలువా కప్పి స్వీట్లు పళ్ళు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగాలని వారికి ప్రభుత్వం నుండి సహకారం ఉండాలన్నారు.ఉద్యోగ వ్యాపార రంగాల్లో కూడా మహిళలు ఉంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల అభ్యున్నతికి ఎంతో మంది త్యాగాలు,వారి కృషి ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను బాగా చదివించి మంచి ప్రయోజకులుగా చేసే విధంగా కృషి చేయాలి అన్నారు. మహిళలపై దాడులు జరగకుండా ప్రభుత్వాలు గట్టి భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకోటి గ్రామ సర్పంచ్ నక్కా రామారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తెన్నేటి కిషోర్,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కాట్రేనికోన పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవం

**కాట్రేనికోన, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం కాట్రేనికోన పోలీస్ స్టేషన్లో ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులను,హెూంగార్డులను, గ్రామ మహిళా పోలీసులను ఆయన దుస్సలువాతో ఘనంగా సన్మానించి,బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, రాజకీయ, సేవా తదితర రంగాలలో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా రాణిస్తున్నారని అన్నారు. ప్రతి ఇంట్లోనూ, సమాజంలోనూ మనం స్త్రీలను గౌరవించాలని అన్నారు. స్త్రీలను ఇబ్బందులకు గురిచేస్తే కఠినమైన చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సత్యనారాయణ, మణికంఠ, కనక రాజు,సూరిబాబు,శేషు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల వల్ల మహిళల్లో చైతన్యం : మంత్రి అచ్చెన్నాయుడు




**అమలాపురం, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

: డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయడం వల్ల మహిళల్లో చైతన్యం వచ్చిందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మహిళలకు డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ప్రవేశపెట్టిన్నప్పుడు అందరూ విమర్శించారని అన్నారు. శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... మహిళలు జీవితాంతం గుర్తుపెట్టుకోవలసిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ఈరోజు ఏపీలో పండగ వాతావరణం ఏర్పడిందని చెప్పారు. దేశంలోనే ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని.. అది డొక్కా సీతమ్మ వల్ల వచ్చిందని గుర్తుచేశారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఏదిగే విధంగా కుటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ పథకాల ద్వారా 12 లక్షల మంది మహిళలకు రూ.4 వేల కోట్లు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. యువనాయికుడు లోకేష్ నాయకత్వంలో వాట్సాప్ గవర్నెన్స్ వచ్చిందని ఉద్ఘాటించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాట్సాప్ ద్వారానే 200 ప్రభుత్వ సేవలు ప్రజలు వినియోగించుకుంటున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ వేడుకలలో జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అనంతరం మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్.డి.ఓ మాధవిలత, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేష డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పేచ్చేటి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షులు మట్టా ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, వేగిరాజు వెంకటరాజు, కూటమి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# మోరి శివాలయంలో అన్నసమారాధన



**సఖినేటిపల్లి, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మండలంలోని మోరి గ్రామంలో వెంచేసియున్న పార్వతీ సమేత శ్రీ సీతారామ లింగేశ్వర స్వామి వారి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా అఖండ అన్నసమారాధన జరిగింది. ఈ అన్నసమారాధన లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ చైర్మన్ జాన సునీల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### నేటి నుండి మోరి శ్రీ కనక మహాలక్ష్మమ్మ మ్రహాలక్ష్మమ్మ అమ్మవార్ల

# జాతర మహోత్సవాలు ప్రారంభం

**రేపు అశ్వ వాహనంపై అమ్మవారు - 11 న రథోత్సవం - 12 న నైవేద్యాలు**

**ప్రత్యేక ఆకర్షణగా సురభి నాటకాలు**



**సఖినేటిపల్లి, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మండలం లోని మోరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవార్ల తీర్థ మహెూత్సవాలు రేపటినుండి ప్రారంభం కానున్నాయి. మంత్రయుక్తమైన బీజాక్షర మంత్రములతో ప్రతిష్ఠింపబడి నిత్య ధూప దీప నైవేద్యములతో సజీవ శక్తి స్వరూపిణిలుగా ప్రకాశించుచున్న శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ కనక మహాలక్ష్మమ్మ వార్లు నేటివరకు భక్తులు సమర్పించిన స్వర్ణ రజత ఆభరణాలతో దివ్య తేజస్సుతో ప్రకాశించుచూ చిరుమందహాసముతో భక్తులకు ఆశీస్సులు అందించుచున్న అమ్మ వార్ల జాతర ,తీర్థ మహెూత్సవములు ప్రతీ ఏటా అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్నవి.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిలుగా విశ్వసిస్తూవుంటారు.మోరి మాల్చమ్మ (మహాలక్ష్మమ్మ) తల్లి అంటే ఒక్క మోరిలోనే కాదు చుట్టు పక్కల గ్రామాలతో పాటు దేశ విదేశాల్లో కూడా పేరుగాంచిన అమ్మవారు. సంక్రాంతి పండగ తరవాత బయట ఊళ్లలోని బంధువులంతా గ్రామానికి చేరుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవార్ల జాతర,తీర్థ మహెూత్సవాలు జరుపుకుంటారు.మోరి గ్రామంలో ఎన్ని ప్రత్యేకతలు వున్నా ఈ అమ్మవార్ల ప్రత్యేకతే వేరు.ఇంట్లో శుభకార్యం ఉంటే ముందుగా శుభలేఖను అమ్మవార్ల చెంత ఉంచాల్సిందే.శుభకార్యం అయిన తరువాత ఆడపడుచులు అమ్మవార్లకు చలిమిడి పానకలు వేస్తారు. చంటిబిడ్డలను అమ్మవార్ల ఒడిలో ఉంచి ఆశీర్వాదం తీసుకుంటారు. జాతరకు ముందుగా అమ్మవార్లను నిలబెట్టుట కార్యక్రమంతో అమ్మవార్ల సేవలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఒక్కో సామాజిక వర్గం వారు ఒక్కో రోజు సేవలు నిర్వహించారు. ఇవి కూడా చిన్నపాటి జాతరలాగే జరగడం విశేషం.నేటి సాయంత్రం అమ్మవార్లకు కాగడాల నివేదన కార్యక్రమంలో గ్రామ గ్రామేతర చిన్నపిల్లలు కాగడాలు నివేధించడం ఒక ప్రత్యేకతను చాటుకుంది.అనంతరం రాత్రి నుండి మహా జాతర ఆకులవారిచే కనులవైకుంఠంగా నిర్వహిస్తారు. ఈ జాతరలో వివిధ రకాల వాయిద్యాలు,శక్తివేశాలు,గారడీలు,బుట్టబొమ్మలు,బాణాసంచా ఒకవైపు అయితే ఆలయ పూజారులతో కలిసి ఇతర గ్రామాలనుండి వచ్చినవారు చేసే గరగ నృత్యాలు ఇక్కడ ప్రత్యేకం.మరునాడు ఉదయం ప్రత్యేక అలంకరణ చేసిన హంసవాహనం లో అశ్వ వాహనం పై మహాలక్ష్మమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తారు.ప్రతీ ఇంటి మహిళలు అమ్మవారికి అరటిపళ్ళు,కొబ్బరికాయలు చీరలు రవికెలు ఇచ్చి వారి భక్తిని చాటుకుంటారు.పదకొండవ తేదీ మధ్యాహ్నం ముప్పర్తి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి రథోత్సవం జరగనుంది.ఈ రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.మర్నాడు అమ్మవారికి నైవేద్యాలు నివేదిస్తారు.నైవేద్యాల రోజు అమ్మవారి దర్శనానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందుతారు.ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజూ రాత్రి జరిగే నాటకాలు,స్పెషల్ ప్రోగ్రాములు ప్రేక్షకులకు ప్రేత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఈ ప్రోగ్రాములలో స్థానిక కళాకారులకు సైతం అవకాశమిచ్చి వారిని గౌరవిస్తూ వుంటారు. శిరిబొమ్మ ఊరేగింపు,అఖండ అన్నసమారాధన తో జాతర తీర్థ మహెూత్సవాలు ముగుస్తాయి.





# ఆర్థిక బలోపేతంతోనే మహిళాభివృద్ధి

## కుటుశిక్షణాకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేఅయితాబత్తుల








**అమలాపురం, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని నియోజక వర్గాల వారీగా కుట్టు శిక్షణా కేంద్రాలను ప్రారంభించిందని స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తెలిపారు ఈ మేరకు శనివారం స్థానిక కోనసీమ మహిళా సమైక్య కార్యా లయము నందు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళపై తమ నిలబడి జీవనోపాదులు పొందుతూ కుటుంబాలను పోషించుకునే స్థాయికి చేరుకోవాలని సంకల్పం తో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించిందని 90 రోజులు శిక్షణ అనంతరం 75% హాజరు ఉన్న మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తా రని కుట్టు శిక్షణలో ఏ మేరకు శిక్షణ పొందింది పరీక్షలు కూడా నిర్వహి స్తూ వారి సామర్థ్యాలను పరిగణనలో తీసుకొని వారికి అవసరమైన మల్టీపర్పస్ కుట్టుమిషన్లు కూడా అందించేందుకు దశలవారీగా చర్యలు చేపట్టనుందన్నారు. బీసీ సంక్షేమం సహకార సంఘాల ఆధ్వర్యంలో ఆర్య వైశ్య రెడ్డి క్షత్రియ కమ్మ బ్రాహ్మణ మరియు సామాజిక వర్గాలలో వెనుకబడిన వర్గాల మహిళలను ఎంపిక చేసి నిష్ణాతులైన వారితో శిక్షణ కార్యక్రమాలు నియోజక వర్గాల వారీగా నిర్వహిం చడం జరుగుతుందన్నా రు. జిల్లాలో 3243 మంది మహిళలకు శిక్షణను ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించింద న్నారు ఈ మేరకు చర్యలు వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచిం చారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేస్ అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయు డు మెట్ల రమణబాబు తదితరులు పాల్గొన్నారు

# మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

**మామిడికుదురు, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



:ఐ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు..వివిధ గ్రామాలకు చెందిన మహిళా ప్రజా ప్రతినిధులను మహిళా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మహిళా ఉద్యోగులనీ ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ సమీక్ష అధ్యక్షురాలు జాలెం గుబ్బల వివిధ గ్రామాల ప్రెసిడెంట్లు ఎంపీడీవో కే. వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను గౌరవించండి

## ఆలోచింప చేస్తున్న సైకత శిల్పం




**రంగంపేట, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రంగంపేటలో ప్రముఖ సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ కుమార్తెలు సోహిత, ధన్యత రూపొందించిన సైకత శిల్పం అందరిని ఆలోచింపజేస్తుంది. మహిళలను గౌరవించండి అని నినాదంతో మూడు యూనిట్ల ఇసుకను ఉపయోగించి ఆరు అడుగుల ఎత్తు 12 అడుగుల వెడల్పుతో సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు. అసమానతలు అత్యాచారాలు మహిళలపై పెరిగిపోయాయని చాటి చెబుతూ.. సమానత్వం ఎక్కడుందంటూ ప్రశ్నించారు. అత్యాచారాలు అసమానతలపై మహిళలు పోరాటం చెయ్యాలనే విధంగా పిడికిలి బిగించి పోరాట సంకేతం చూపిస్తున్నట్లుగా సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు.

# నరసన్న కళ్యాణ మహోత్సవాలు వైభవోపేతం గా నిర్వహించాలి- బత్తుల

**- ప్రభుత్వ,వ్యక్తిగతంగా పూర్తి సహకారం అందిస్తాను.**

**- కళ్యాణ నిర్వహణకు సేవా కమిటీ ఏర్పాటు.**



**కోరుకొండ, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణమహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం బత్తుల నరసన్నను దర్శించుకుని, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో బత్తుల వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు సమన్వయంతో నరసన్న చిరు కళ్యాణమహోత్సవాలు ఘనంగా నిర్వహిద్దామన్నారు. కళ్యాణ మహోత్సవాలకు ప్రభుత్వ, వ్యక్తిగతంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధికారులు,ఎన్డీఏ నాయకులతో కళ్యాణ సేవా కమిటీ ఏర్పాటుచేద్దామన్నారు. నరసన్న కళ్యాణమహోత్సవాలు తిలకించడానికి సుదీర్ఘ ప్రాంతాలను నుంచి విచ్చేసే భక్తులకు రెడ్డి పంతులు సత్రంలో భోజనవసతి ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నరసన్న భక్తుల సౌకర్యార్థ నిర్మించి, శంకుస్థాపానికి నోచుకోని సత్రాన్ని నేటినుంచి భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. భక్తులకు మంచినీరు, అన్న వితరణ, వైద్య సేవలు, పారిశుధ్యం, దేవుని కోనేరులో స్నానాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రథోత్సవంలో గత అపశృతులు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు ఎంపీడీవో అశోక్ కుమార్, తాసిల్దార్ సుస్వాగతం, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, తనకాల నాగేశ్వరరావు, రొంగల శ్రీను, కటకం చలం, అడపా వీరబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మార్పుతోనే మహిళా సాధికారత.

**బడేటి మీనా మహాలక్ష్మి**



**ఏలూరు మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

మార్పుతోనే మహిళా సాధికారిత సాధ్యమని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సతీమణి బడేటి మీనామహాలక్ష్మి పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మూడవ డివిజన్ లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బడేటి మీనా మహాలక్ష్మి మహిళలతో ఇష్టా గోష్టిగా మాట్లాడుతూ మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, కుటుంబంలో ఒక మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.విద్యతోనే ప్రగతి సాధ్యమని, ప్రతీ ఇంట్లో బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతీ మహిళా విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.మహిళలు పురుషులకు ఏ విషయంలో కూడా తీసిపోరని,అన్ని రంగాలలో పురుషులకంటే మహిళలు బాధ్యతతో,అంకితభావంతో పనిచేస్తారన్నారు.నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ మాట్లాడుతూ మహిళల సాధికారతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చేయూతను ఇస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ప్రగతిపథంలో నడవాలన్నారు. మన దేశానికి చెందిన మహిళలు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తమసత్తాను చాటి,మన దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారని,వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ మహిళా తనకు అభిరుచి ఉన్న రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రయత్నించాలని,అందుకు ప్రోత్సాహం వారి ఇంటినుండే ప్రారంభం కావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, కార్యదర్శి జె. శివశంకర్,దాలి త్రిమూర్తులు, యు.రూపేష్, వీర బత్తిన రత్తయ్య వనిత, షేక్ రిజ్వానా సుల్తానా బేగం, కొసనం ప్రమీల ప్రసన్న,రాగోగుల సురేష్, సరిపల్లి పెద్దిరాజు, సరిపల్లి కిషోర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవం





**కాకినాడ, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు .నగరానికి చెందిన వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినీలను ఎస్పీ కార్యాలయానికి తీసుకొచ్చారు. వారికి వివిధ రకాల పోటీలు నిర్వహించారు. వ్యాసరచన ,వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఎస్పీ బిందు మాధవ్ బహుమతి ప్రధానం చేశారు .విద్యార్థినీలు కేవలం చదువులోనే కాదు క్రీడలు, సాంస్కృతిక తదితర రంగాలలో రాణించాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులు ఎప్పటికప్పుడు



# మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్.



**ఏలూరు మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణకు రాత్రింబవళ్లు పనిచేసే పోలీస్ సేవలు అభినందనీయమని జిల్లా ఇన్ చార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ కృషితో మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణం కొరకు ఎంపీ ల్యాండ్ నిధుల నుంచి కేటాయించిన రూ. 64.80 లక్షలతో నిర్మించనున్న మహిళా పోలీస్ డార్మెటరీ భవన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహిళల బ్యారెక్స్ నిర్మాణం కొరకు తెలియజేసిన వెంటనే 24/7 ప్రజా రక్షణ కొరకు శ్రమిస్తున్న పోలీసులకు తన వంతు సహాయం చేయాలని ముఖ్య ఉద్దేశంతో ఈ భవన నిర్మాణానికి ఎంపీ ల్యాండ్ నుంచి 64 లక్షల 80 వేల రూపాయలను నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థకు మెరుగైన వసతులు కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో ఎంపీ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ చేసినారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కు మహిళా పోలీసు సిబ్బంది, హోంగార్డులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), నగర మేయర్ నూర్జాహాన్ పెదబాబు, ఆర్ టి సి రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, ఏలూరు కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి , అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఏలూరు ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఆర్. ఐ పవన్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే లక్ష్యం.

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**




**ఏలూరు మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

ఏలూరు జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే లఖ్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పట్టణ పరిధిలో జన్మభూమి పార్క్ సమీపంలో రూ. 20.50 లక్షలు ఎంపీ నిధులతో చేపడుతున్న బీసీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నూతన నిర్మాణానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఏటా ఎంపీ కోటా కింద మంజూరు చేసే రూ.5 కోట్లను దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఐదేళ్లలో దాదాపు రూ.25 కోట్లు ఎంపీ నిధులతో అభివృద్ధి చేపట్టేందుకు వీలుందని ఎంపీ తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి నిధులు కేటాయించినట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎంపీ మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# చేపల చెరువులకు నీటిని విడుదల చేసి ఆదుకోండి.

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు రైతుల విజ్ఞప్తి.**



**ఏలూరు మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

వేసవి తీవ్రత నేపథ్యంలో నీటి కొరతను అధిగమించడానికి వీలుగా చేపల చెరువులకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ ను శనివారం కలిసిన రైతులు వినతిపత్రం అందజేశారు. నీటి కొరత కారణంగా జిల్లాలో చేపలు సాగు చేస్తున్న తాము ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చేపల చెరువుల్లో తగిన స్థాయిలో నీటి నిల్వ లేకపోతే ఉత్పత్తి గణనీయంగా పడిపోవడానికి అవకాశం ఉందని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం జిల్లాలో తాగునీటి అవసరాల కోసం సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు ప్రభుత్వం నీటిని విడుదల చేస్తుందని, వరి రైతుల అవసరాలు మరియు తాగునీటి అవసరాలను తీర్చిన తర్వాత చేపల చెరువులకు సరిపడా నీటిని విడుదల చేయాలని రైతులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం నీటి కొరత సమస్య తీవ్రంగా ఉన్నందున చేపల సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు అధిగమించేలా నీటిని విడుదల చేయాలని రైతులు ఎంపీ మహేష్ కుమార్ ను అభ్యర్థించారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ నీటిని విడుదల చేసి రైతుల అవసరాలు తీర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నాణ్యత ప్రమాణాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టండి

**ప్రజారోగ్య విభాగం అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం.**



**ఏలూరు మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రారంభించే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాల మేరకు చేపట్టాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం డీఈ ఫణిభూషణ్, ఇతర అధికారులు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ ను కలిసి ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఆయా అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎంపీ మహేష్ కుమార్ పలు సూచనలు చేశారు. పదికాలాల పాటు మన్నాల్సిన అభివృద్ధి పనుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పదవద్దని, నాసిరకంగా జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు లెస్ కు వేసిన టెండర్లు ఏవైనా ఉంటే తక్షణం వాటిని రద్దు చేసి, తిరిగి టెండర్లు పిలవాలని సూచించారు.

# అన్ని రంగాలలో మహిళలకు సమప్రాధాన్యత ఉండాలి

**- ఎంపీపీ ప్రసాద్**




**కడియం మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

అన్ని రంగాలలో పురుషులతో పాటు స్త్రీలకు సమప్రాధాన్యత ఉండాలని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. రమేష్, సి.ఐ వెంకటేశ్వరరావు, ఎంపీపీ వెంకట సత్యప్రసాద్, ఉప సర్పంచ్ రఘురామ్ (నాని) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయినీలు జయలక్ష్మి, బి సుధ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినిణి సుప్రియ, ఎంఈవోలు నాగేశ్వరరావు, మణికుమార్ లు స్త్రీల సమస్యలు, నేడు మహిళలపై జరుగుతున్న దాడులు గురించి మాట్లాడారు. సి.ఐ మాట్లాడుతూ స్త్రీలకు రక్షణగా మేమున్నామనే భరోసానిచ్చారు. సంధాన కర్తగా వ్యవహరించిన గొల్లపల్లి సత్యనారాయణ ఆలపించిన అమ్మ పాట, నారాయణుడు గొప్పవాడా? నారీ గొప్పదా?అనే కవిత అందర్నీ ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు.





## జనసేన కంట్రోల్ రూమ్ ప్రారంభం

**కాకినాడ, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజవర్గంలోని చిత్రాడలో ఈనెల 14న పార్టీ 12వ ఆవిర్భావ సభ జరుగునుంది. ఇందుకోసం 15 పైగా కమిటీలు వేశారు. వీరందరినీ సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు కాకినాడలో కంట్రోల్ రూమ్ ప్రారంభించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపీ ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీ హరి ప్రసాద్ తో పాటు ఎమ్మెల్యేలు, ఇతర కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొన్నారు .నేటి నుంచి కేంద్ర కార్యాలయ ప్రతినిధులు ఇక్కడే ఉండి పరిరక్షణ చేస్తారు అని తెలిపారు. దాదాపు 15కు పైగా కమిటీలు నియమించారు ఈ కమిటీలు ప్రతిరోజు సభా స్థలంలో ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తున్నాయి. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లతో పాటు ఎప్పటికప్పుడు నాయకులను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకునేందుకు ,క్యాడర్ రెండు రాష్ట్రాల నుంచి తరలి రానుండడంతో వారికి వసతి తదితార అంశాలు పరిశీలన కు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని వెల్లడించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ఇక్కడే ఉండి పర్యవేక్షణ చేయనున్నారు. పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు ,కుడా చైర్మన్ తుమ్మల బాబు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడకల్లో కలెక్టర్ ప్రశాంతి





**రాజమహేంద్రవరం, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

మహిళలకు సమానత్వం " చర్య వేగవంతం చేయండి" అనే నినాదం తో , లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను వెల్లడి చేసే క్రమంలో ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పురాణాల నుంచీ నేటి ఆధునిక కాలం వరకు మహిళల య్నెక్క ప్రాధాన్యత ఇవ్వడం పై, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు కార్యక్రమాల రూపకల్పన పై వక్తలు వివరించడం జరిగిందన్నారు. శక్తి యాప్ ద్వారా మహిళల రక్షణ భద్రతా కోసం సర్వీసెస్ తీసుకొని రావడం జరుగుతోందని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో కోటి ఉత్పత్తులను మార్కెటింగ్ చెయడం ద్వారా కోటి రూపాయల ఆదాయం సమ కూర్చడం ఒక విజయం సాధించినట్లు తెలిపారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం ద్వారా జెండర్ సమానత్వం కోసం రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి ఆధ్వర్యంలో పాఠ్యాంశంలో పొందు పరచడం జరుగుతున్నట్లు తెలిపారు. తద్వారా రానున్న రోజుల్లో మన భారతీయ సంస్కృతిలో భాగం ఉన్న జెండర్ సమానత్వంపై మహిళకు ప్రాధాన్యత ఇవ్వడం సాధ్యం కానున్నట్లు తెలియచేశారు. జిల్లాలో మహిళా రక్షక్ ఏర్పాటు చేసినా ఎస్పీ డి నరసింహా కిషోర్ అభినందనీయులన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు మన జిల్లా నాంది పలికిందన్నారు. నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్ష కుటుంబం నుంచే పారద్రోలినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. అన్నీ రంగాల్లో మహిళలు నేడు ప్రతిభ చూస్తున్నారన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అడుగులు వేసినప్పుడే నిజమైన సమానత్వం సౌభ్రాతృత్వం సాధ్యం అవుతుందని తెలిపారు. సభధ్యక్షులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ , ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అయిన మహిళల విషయంలో నేటి పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రంగం ఏదైనా పురుషులకు సాటిగా మహిళలు ఏ రంగమైన నిలబడ గలం అని మహిళలు నిరూపిస్తున్నారు. ఈ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం మొదటి నుంచీ కృషీ చేస్తున్నట్లు తెలిపారు. మీ భద్రత మా బాధ్యత కింద కోటి రూపాయలతో నగరంలో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేడూ మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష ధోరణి మన సమాజం కారణం అన్నారు. ప్రేమ, త్యాగం , సహనం కలయికే స్త్రీకి ప్రతిరూపం అన్నారు. మన సనాతన ధర్మంలో స్త్రీకి ఎంతో గౌరవం ఇచ్చింది , అందుకు అర్ధనారీశ్వర తత్వం ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ కేతన గార్గ్ మాట్లాడుతూ నా విజయంలో ముగ్గురు స్త్రీలు ఉండడం జరిగిందన్నారు. నగర పాలక సంస్థ ద్వారా 700 ప్రొడక్ట్స్ ఆన్లైన్ మార్కెటింగ్ చెయ్యడం జరిగిందన్నారు. తద్వారా ఆన్లైన్ మార్కెటింగ్ చెయ్యడం కోసం ఈ కామర్స్ విధానం సమర్ధవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. డిఎస్పీ భవ్య కిశోర్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్ ల బారిన పడకుండా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. మహిళ రక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలను చెప్పట్టి మీ భద్రతా మా బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. మహిళల సాధికారత, ఆర్థిక చేకూర్పు కోసం జిల్లాలో అమలు చేస్తున్న ప్రగతి నివేదిక ను డీ ఆర్ డి ఎ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి వివరించారు. అత్యంత వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించేందుకు తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. తొలుత సభ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథులు మెప్మా, డి ఆర్ డి ఎ, నగరపాలక సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, డి ఎల్ ఎస్ ఎ, పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శన తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందికి సన్మానం, డి ఆర్ డి ఎ , మెడికల్ , ఆర్ట్స్ కళాశాల, స్పోర్ట్స్ , వ్యవసాయ , చిన్నారులను 77 మందికి అవార్డులు అందుకున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం, సర్టిఫికెట్ అందచేశారు. మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహిళ జిల్లా అధికారులని సన్మానించడం జరిగింది. ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ లు సుబ్బరాజు, మురళీ కృష్ణ, పిడి మహిళ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి, డీ ఆర్ డి ఎ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, పోలిసు అధికారులు, జిల్లా అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత

## మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలలి : మంత్రి నాదెండ్ల మనోహర్



**ఏలూరు మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

దీపం-2 పథకం కింద వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలోని కోటి మందికి పైగా మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత వంట గ్యాస్ సిలండర్లు పంపిణీ చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక సి.ఆర్.రెడ్డి డిగ్రీ కాలేజి ఆడిటోరియం లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను జిల్లా యంత్రాంగం అంబరాన్నంటేలా నిర్వహించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జేసీ పి . ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీపం-2 పథకం కింద రాష్ట్రంలో ఇప్పటికే 96. 40 లక్షల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి కోటి మంది పైగా మహిళలలకు సంవత్సరానికి 3 సిలండర్ల చొప్పున ఉచితంగా అందిస్తామన్నారు. ఏలూరు జిల్లాలో 3. 85 లక్షల మందికి పైగా మహిళలలకు ఉచిత గ్యాస్ సిలండర్లు అందించామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాదని, మహిళల భద్రత అంశం, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రస్తకే లేదన్నారు. మహిళల భద్రత తమ బాధ్యతని, మహిళల వెంట మేముంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మహిళల భద్రతకు ఉద్దేశించిన 181 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మహిళలు తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం పొందవచ్చున్నారు. మహిళల మహిళలు అన్ని రంగాలలో ఎంతగానో రాణిస్తున్నారని, తల్లిగా, భార్యగా , అధికారిగా, నాయకురాలిగా సమర్థవంతంగా పనిచేస్తూ తమ కుటుంబం, దేశాభివృద్ధిలో మహిళలు భాగస్వాములవుతున్నారన్నారు. మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఇస్తే ఎంతో నైపుణ్యం, బాధ్యతగా పనిచేస్తారని పేరుపొందారని, అందుకే ఏ పరిశ్రమలోనైనా మహిళలలకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా మహిళలు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. మన పురాణాలలో మహిళలకు ఎంతో ఉన్నత స్థానం ఉండేదని, దేవతలుగా కొలిచేవారన్నారు. రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన బియ్యం (ఫైన్ రైస్) తో మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. గత ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలుచేసి రైతులకు బకాయి పెట్టిన 1674 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రస్తుతం ధాన్యం సేకరణ చేసిన 24 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్మును జమచేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ సమయంలో రాష్ట్రంలో 20 వేల మందికి పైగా మహిళలకు అదృశ్యమయ్యారని పవన్ కళ్యాణ్ చెబితే గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ లో ప్రవేపెట్టబోయే మహిళల అక్రమ రవాణా నిరోధక బిల్లుకు తాము పూర్తిగా మద్దత్తిస్తామని మంత్రి చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 కార్యాచరణ ప్రణాళిక అమలులో ఏలూరు జిల్లా 5వ స్థానంలో ఉందని, 3వ స్థానంలో జిల్లాను నిలిపేందుకు కృషిచేస్తానని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ ఉచితంగా చేస్తున్నామన్నారు. కేన్సర్ మహమ్మారిని ప్రారంభ దశలో గుర్తిస్తే నివారించవచ్చున్నారు. రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో గత వ్యవసాయ సీజన్లో 3. 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, 24 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్ము జమ చేయడంలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజికాభివృద్దికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు



చేస్తున్నాయన్నారు. ప్రత్యేక పారిశ్రామికాభివృద్ధి పాలసీలో భాగంగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా అభివృద్ధి సాధించాలన్నారు. మహిళల అక్రమ రవాణా నిరోధానికి పార్లమెంట్ లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెడుతున్నామన్నారు. పురుషుల ప్రతీ విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని, తన విజయం వెనుక తన తల్లి, భార్య ఉన్నారన్నారు. తన పరిశ్రమలలో 72 శాతానికి పైగా మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. జిల్లాను అభివృద్ధి దిశగా నడిపే పథంలో మహిళా అధికారులు, మహిళా నాయకులూ కృషిచేస్తున్నారని, అభినందనీయమన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మహిళ తల్లిగా, భార్యగా, ఉద్యోగినిగా ఎన్నో పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నదన్నారు. మన సనాతన ధర్మంలో స్త్రీని దేవతగా కొలుస్తారన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారన్నారు. కుటుంబంలో మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబం అంతా అభివృద్ధి చెందుతుందన్నారు. కుటుంబంలో బాలికా విద్యపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మన ఇంట్లో మహిళలను ఎంతగా గౌరవిస్తామో, బయట మహిళలను కూడా అదేవిధంగా గౌరవించేలా ఇంట్లోని మగపిల్లలను పెంచాలన్నారు. మహిళలపై అత్యాచారాలు నిరోధానికి బాలికలకు చిన్నతనం నుండే గుడ్ టచ్, బాడ్ టచ్ లపై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సాధికారతకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. నూతన పారిశ్రామిక విధానంలో మహిళలను పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నామని, స్వయం సహాయక సంఘాల సభ్యులైన మహిళలకు రుణాలు అందించి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుచేసి మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గృహ హింస, దాడులకు గురయ్యే మహిళలు తమ సమస్యలను 181 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చున్నారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా గృహ హింస, అఘాయిత్యాలకు గురైన మహిళలకు రక్షణ కల్పించి న్యాయ సహాయం అందిస్తున్నామన్నారు. జిల్లాలో బి.సి.,కార్పొరేషన్ ద్వారా 4589 మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి, 11. 45 కోట్ల రూపాయలతో కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. కుటుంబంలో పెద్దలను సంరక్షించడంలో, కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర ప్రముఖమైనదన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామజిక అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఏలూరులో పిఎంఈజిపి పథకంలో లబ్దిదారులకు ఏలూరులో శిక్షణా కేంద్రం నెలకొల్పనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా అధికారులు, మహిళా నాయకులూ ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు 131. 82 కోట్ల రూపాయల రుణాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వందనాల దుర్గా భవాని, కో ఆప్షన్ మెంబెర్ ఎస్. ఎం. ఆర్. పెదబాబు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పీడీ శారద, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖాధికారి ఆర్.వి. నాగరాణి, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, ప్రభృతులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం, పురుషులతో సమానంగా వేతనం

**లింగ సమానత్వం, పురుషులతో సమానంగా వేతనం, గుర్తింపు, విలువ ఇవ్వాలన్నదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం.**




**భీమవరం మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

ఆర్థిక స్వాతంత్రం , స్వావలంబనే కాకుండా అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శనివారం స్థానిక కాస్మోపాలిటిన్ క్లబ్ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం శాసనసభ్యులు మరియు ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. తొలుత జ్యోతిని వెలిగించి, ప్రార్థనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం మాత్రమే కాకుండా చుట్టుపక్కల సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు తమ కష్టాలను, సమస్యలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలన్నారు. ఒకప్పుడు ఇంటికి పరిమితమైన మహిళ ఈరోజు విద్య, వైద్య, క్రీడ రంగాలకే పరిమితం కాకుండా అంతరిక్ష యానం చేసే స్థాయికి మహిళలు ఎదిగారని అన్నారు. స్వయం సహాయక సంఘాలను మొట్టమొదటిగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రవేశపెట్టిన గొప్ప వరం అన్నారు. మహిళలు స్వశక్తిగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వివిధ దేశాలు పరిశీలనాంశముగా నిలిచిందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు పొదుపు చేసుకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు మరింత ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. భీమవరం శాసనసభ్యులు మరియు ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టి లేదని, ఈ సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతామూర్తులు నడియాడతారన్నారు. ఏ కార్యమైనా చేయగల శక్తి స్త్రీకి మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు విజయం వెనుక స్త్రీ శక్తి ఉంటుందని అన్నారు. భారత రాష్ట్రపతిగా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఒక మహిళలను ఎంపిక చేసుకోవడం ఎంత గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని విధాల ప్రోత్సహిస్తూ ఆర్థికంగా బలపడేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. శాసనమండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ దశాబ్దాల క్రితం మహిళలను పారిశ్రామిక రంగాలలో రోజుకు 18 గంటలు పని చేయించి శ్రమ దోపిడి జరిగేదని, మహిళలను హీనముగా చూసేవారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని, ఎంతోమంది మహిళలు తమ హక్కులు కొరకు అనేక ఉద్యమాల ద్వారా పోరాటం చేసి సాధించిన ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. ఇది మహిళ విజయముగా గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందాని ఆయన అన్నారు. రాష్ట్ర ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు మహిళలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచారని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాటిన డ్వాక్రా విత్తనం నేడు మహావృక్షమై కోటి మంది మహిళలు డ్వాక్రా మహిళా సంఘాలుగా ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు దీపం-2.0 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తుందని, త్వరలో ఉచిత బస్సు సర్వీస్, అమ్మకు వందనం వంటి పథకాలను మహిళలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఏ విషయంలోనూ మహిళలు తక్కువ కాదని, మన దేశంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వంటి పదవులతో పాటు జిల్లా కలెక్టర్ మరియు అనేక రంగాలలో మహిళలు అత్యున్నత పదవులను అధిరోహించి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి మంది మహిళలు పొదుపు సంఘాలు ఏర్పడి అన్ని రంగాల్లో కుటుంబాలను ముందుకు నడుపుతున్నారని అన్నారు. ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలని ప్రభుత్వం ఉద్దేశం అని ఆయన అన్నారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణకుమారి, ట్రైనీ డి.ఎస్పి కె మానస, తదితరులు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న మహిళా అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలు, సోషల్ వర్కర్స్ సంబంధించిన వారిలో అత్యుత్తమ సేవలను అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు చేతుల మీదుగా ఘనంగా సత్కరించి, మెమొంటోలను అందజేశారు. స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలుగా రూ.40 కోట్లు, 701 మంది స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలుగా రూ.95.59 కోట్లు, పి.ఎం విశ్వకర్మ పథకం కింద రూ.75 లక్షలు, సహాయ సహకార సంఘాలకు రూ.15 కోట్లు నమునా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.తొలుత భారతీయ విద్యా భవన్, విష్ణు కళాశాల విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. నృత్య ప్రదర్శనలు, దేశ సేవలో మహోన్నత స్థానం పొందిన మదర్ తెరిసా, ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ, కిరణ్ బేడీ, కరణం మల్లేశ్వరి, మహానటి సావిత్రి, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, పి.టి.ఉష, డొక్కా సీతమ్మ వంటి మహిళా మణులును స్మరణకు తెచ్చేలా వస్త్రధారణతో విద్యార్థినుల ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. చివరిగా కాస్మో పాలిటిన్ క్లబ్ ఆడిటోరియం ఆవరణలో డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించి, ఆయా శాఖలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పి భీమారావు, ఆర్డీవో కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, డి ఆర్ డి ఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డీఈవో ఇ.నారాయణ, ఎల్ డి ఎం ఏ.నాగేంద్రప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డ్వాక్రా, మెప్మా మహిళలు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ‘ఛాంపియన్స్’ సమరం.. అన్ని లెక్కలు తేలుద్దామా!

ఛాంపియన్స్ ట్రోఫీ ముగింపునకు చేరుకుంది. టీమ్ ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో విజేత ఎవరో తేలనుంది. టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి భారత్ ఫైనల్ చేరుకుంది. మరోవైపు 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి న్యూజిలాండ్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. ఇంతకు ముందు గ్రూప్ దశలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 249 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం సెమీస్‌లో 49.3 ఓవర్లకు 264 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌటైంది. టీమిండియా 48.1 ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 267 పరుగులు చేసి ఆసీస్ మీద విజయం సాధించి... ఫైనల్‌కు దూసుకుపోయింది.

### టీమిండియా కొత్త వ్యూహం

భారత్ గ్రూప్ దశలో కివీస్‌పై విభిన్నమైన బౌలింగ్ ప్లాన్‌తో బరిలోకి దిగి విజయం సాధించింది. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో ప్రత్యర్థి మీద బౌలింగ్ అటాక్ చేసింది. న్యూజిలాండ్, సెమీస్ (ఆస్ట్రేలియాతో) మ్యాచుల్లో ఇద్దరు పేసర్లు, నలుగురు స్పిన్నర్లతో వ్యూహరచన మార్చింది. కివీస్‌తో మ్యాచ్‌కు ముందు వరకు క్రికెట్ విశ్లేషకులు ఈ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే తమ ప్లానింగ్ పక్కా హిట్ అని నమ్మిన రోహిత్ అండ్ టీమ్.. రెండు మ్యాచుల్లోనూ అదే ఆచరణలో పెట్టి అదరగొట్టింది. ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌లోనూ నలుగురు స్పిన్నర్ల వ్యూహమే అనుసరించనుంది.

### భారత్ దారిలో కివీస్?

ఫైనల్ మ్యాచ్‌లో కివీస్ కూడా ఆసీస్ మాదిరే భారత్ వ్యూహాన్ని అనుసరిస్తుందా? అనే చర్చ జరుగుతోంది. తుది పోరు కోసం న్యూజిలాండ్ కూడా నలుగురు స్పిన్నర్లను ఆడించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జట్టులో ఫుల్ టైమ్ స్పిన్నర్లుగా శాంట్నర్, బ్రేస్‌వెల్ మాత్రమే ఉన్నారు. రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ ఉన్నా వాళ్లు పార్ట్ టైమర్లు మాత్రమే. ఈ నేపథ్యంలో మార్క్ చాప్‌మన్‌ను తీసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే భారత్‌కు కాస్త ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఇటీవల కాలంలో మన బ్యాటర్లు స్పిన్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. అయితే పిచ్ బట్టి తుది నిర్ణయం ఉంటుంది.

### ‘పేస్’ చేయగలమా!



గాయం తర్వాత టీం లోకి వచ్చిన షమీ ఇంకా పూర్తి రిథమ్‌లో కనిపించడం లేదు. ఇప్పటికీ మైదానంలో అప్పుడప్పుడు కాస్త ఇబ్బందిగానే కదులుతున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు 8 వికెట్లు తీసినా తన స్థాయి బౌలింగ్ ప్రదర్శన ఇంకా రాలేదు. హార్దిక్ పాండ్య ఒక మ్యాచులోనే తన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. దానికితోడు వరుసగా చిన్నపాటి గాయాలపాలవుతున్నాడు. నలుగురు స్పిన్నర్ల కాంబినేషన్‌లో వెళ్లాల్సి వస్తే ఈ ఇద్దరూ పేస్ భారాన్ని మోయాలి. అంటే ఇద్దరూ తమ బెస్ట్ బయటకు తీసుకురావాలి.

### తిప్పితేనే తిప్పలు తప్పేది!

న్యూజిలాండ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో స్పిన్నర్లు బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టారు. వరుణ్ చక్రవర్తి 5 వికెట్ల ఫీట్ కూడా సాధించాడు. కానీ సెమీస్‌లో స్పిన్నర్లు ఆ స్థాయిలో రాణించలేదు. పిచ్ సహకారం కూడా ఓ కారణమైనా.. ప్రభావం అయితే పెద్దగా కనిపించలేదు. ఫైనల్‌లో టీమ్‌ఇండియా గెలవాలంటే స్పిన్నర్లు మరోసారి మాయ చేయక తప్పదు. మంచి ఫామ్‌లో కనిపిస్తున్న కివీస్ సెంచరీ వీరులు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్‌ను వేగంగా చుట్టేయాలి. లేదంటే వాళ్ల బ్యాటింగ్ బీభత్సం రెండో సెమీస్‌లో ఇప్పటికే మనం చూశాం కూడా.


### రో-కో ఏం చేస్తారు?

రోహిత్ శర్మ రిథమ్‌లోనే కనిపిస్తున్నాడు కానీ ఓ మోస్తారు ఇన్నింగ్స్ కూడా అతని నుంచి రావడం లేదు. టోర్నీలో నాలుగు మ్యాచుల్లో అతని హయ్యెస్ట్ స్కోరు 41 అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాకీ పడ్డ ఆ భారీ ఇన్నింగ్స్ ఫైనల్ అయితే టీమ్ ఇండియాకు కప్ గ్యారెంటీ. అలాగే ఈ టోర్నీ తర్వాత వన్డేలకు రిటైర్మెంట్ ఇస్తాడనే వార్తలు వినవస్తున్న వేళ ఘనమైన ముగింపు రావాలి అని ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కోరిక. ఇక విరాట్ ఫామ్‌లోకి వచ్చేశాడు. పిచ్‌ల ప్రభావమో ఏమో.. మునపటి వేగం కనిపించడం లేదు. మోటివేషన్ బలంగా ఉంటే విరాట్ విశ్వరూపం మనం చూడొచ్చు అని గత అనుభవాలు చెబుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కి మించిన మోటివేషన్ ఏముంటుంది. కాబట్టి కోహ్లీ నుంచి ఆ ఫాస్ట్ ఇన్నింగ్స్ ఇదే అవ్వాలి. ఇక శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో మంచి టచ్‌లో ఉన్నారు. 2000లో కెన్యా వేదికగా నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియాను కివీస్ ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మళ్లీ 25 సంవత్సరాల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఆ ప్రతీకారం ఎలానూ ఉంటుంది. కాబట్టి ఈ ఫైనల్ చాలా లెక్కలు తేల్చాల్సి ఉంది.

# రవీంద్ర జడేజా విలువ మాకు తెలుసు..

## అతను భారత క్రికెట్‌కు ఎంతో కీలకం: గంభీర్

భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసలు కురిపించాడు. జడేజాను తక్కువ అంచనా వేస్తున్నారని, కానీ అతను ప్రపంచంలోని బెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడని కొనియడాడు. అయితే జడేజా విలువ భారత డ్రెస్సింగ్ రూమ్‌కు తెలుసని గంభీర్ పేర్కొన్నాడు. ‘రవీంద్ర జడేజా గురించి మనం ఎప్పుడూ పెద్దగా మాట్లాడమని నేను అనుకుంటున్నాను. అతను మూడు ఫార్మాట్లలో భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు. జడేజా భారత క్రికెట్‌కు ఎంతో కీలకం. బ్యాటర్‌గా, బౌలర్‌గా మాత్రమే కాదు ఫీల్డర్‌గానూ అదరగొడుతున్నాడు. ప్రస్తుతం ప్రపంచంలోని టాప్ ఆల్‌రౌండర్ల జడేజా ఒకడు. అతని విలువ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న మాకు తెలుసు. జడేజా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం ఎంత ముఖ్యమో మాకు తెలుసు’ అని గంభీర్ వివరించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో జడేజా అదరగొడుతున్నాడు. మిడిల్ ఓవర్లలో అతను కీలకంగా మారుతున్నాడు. ఎక్కువగా వికెట్లు పడగొట్టకున్నా పరుగులు కట్టడి చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 4.78 ఎకానమీతో నాలుగు వికెట్లు పడగొట్టాడు.



### అవన్నీ పట్టించుకోం

ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను గత కొన్ని మ్యాచ్‌లుగా ఐదో స్థానంలో ఆడిస్తున్నారు. అతను కీలకమైన పరుగులు చేస్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాడు. అక్షర్‌ను ఐదో స్థానంలో పంపడాన్ని కొంతమంది మాజీలు తప్పుబడుతున్నారు. దీనిపై గంభీర్ స్పందించాడు. ‘ఎవరేం చెప్పినా మేం పట్టించుకోమని ఇంతకు ముందే సమాధానమిచ్చాము. అక్షర్ పటేల్ నాణ్యమైన ఆటగాడని నేను భావిస్తున్నాను. క్రికెట్ అంటే ఇలాగే ఆడాలి. ఈ విధంగానే ముందుకు వెళ్తాం. అక్షర్‌లో ఉన్న సత్తా మాకు తెలుసు. అతడిని ఐదో స్థానంలోనే కొనసాగిస్తాం. తద్వారా అతడు మరింత రాణిస్తాడు’ అని గంభీర్ పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్‌ను ఆరో స్థానంలో పంపడంపై కూడా భారత కోచ్ మాట్లాడాడు. ఏ స్థానంలో ఆడుతున్నామనేది ముఖ్యం కాదని, ఏ మేరకు ప్రభావం చూపుతున్నామనేది ముఖ్యమని తెలిపాడు. తుది జట్టులో ఉండటం గురించి మాత్రమే ఆలోచించాలని, జట్టు అవసరాలకు తగ్గట్టుగా నడుచుకోవాలి. కేఎల్ రాహుల్ ఆ పనిని చాలా సంతోషంగా చేస్తున్నాడు’ అని గౌతీ అన్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. సాకులతో కాదు.. బాగా ఆడితే గెలుస్తారు: అశ్విన్ చురకలు

**ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా అదరగొడుతోంది. ఓటమి ఎరుగకుండా ఫైనల్‌కు చేరింది. ఆదివారం టైటిల్ పోరులో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. టీమ్‌ఇండియా మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరుగుతున్న విషయం తెలిసిందే. భద్రతా కారణాల వల్ల భారత జట్టు అక్కడికి వెళ్లడానికి నిరాకరించింది. దీంతో టీమ్‌ఇండియా మ్యాచ్‌లు దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడటం వల్ల భారత్‌కు ప్రయోజనం చేకూరుతోందని పలు దేశాల మాజీలు విమర్శిస్తున్నారు. దీనిపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. బాగా ఆడితే టోర్నమెంట్లను గెలుస్తారని, సాకులతో కాదని అశ్విన్ చురకలంటించాడు.**



‘టోర్నమెంట్‌లను ఆటతీరును బట్టి గెలుస్తారు. సాకులతో కాదు. దుబాయ్‌లో ఆడడం వల్ల ప్రయోజనం గురించి మా కెప్టెన్, కోచ్‌ని ప్రశ్నిస్తే నేను నవ్వుకుంటున్నా. 2009 ఛాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా ఆతిథ్యమిచ్చింది. ఆ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను ఒకే వేదికపై ఆడింది. అప్పుడు సఫారీలు నాకౌట్‌కు అర్హత సాధించలేకపోయారు. సెమీస్‌కు రాకపోవడం దక్షిణాఫ్రికా తప్పు కాదు. మంచి క్రికెట్ ఆడటం వల్లనే ఇతర జట్లు క్వాలిఫై అయ్యాయి. టీమ్‌ఇండియా బాగా ఆడటం వల్లే ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో ఏం జరుగుతుందో తెలీదు. భారత్ బాగా ఆడి తుది పోరుకు అర్హత సాధించింది. అంతే తప్ప ఇతర కారణాలతో కాదు. టీమ్‌ఇండియా చివరిగా దుబాయ్‌లో కొవిడ్ సమయంలో ఆడింది. తర్వాత న్యూజిలాండ్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా దుబాయ్‌లో ఆడాయి. 2023 వరల్డ్ కప్‌లో మేం తొమ్మిది వేదికలపై ఆడాం. నేను జట్టుతో కలిసి ప్రయాణించా. గంటన్నర విమానంలో ప్రయాణిస్తే శరీరంలో లాక్టిక్ యాసిడ్ పెరుగుతుందని సౌతాఫ్రికా క్రికెటర్ డేవిడ్ మిల్లర్ అన్నాడు. నేనూ దానితో ఏకీభవిస్తున్నా. కానీ, మ్యాచ్‌ల షెడ్యూల్ అనేది భారత జట్టు చేతుల్లో లేదని మీరు అర్థం చేసుకోవాలి. మ్యాచ్ వేదికలను ఐసీసీ నిర్ణయించింది. ఈ షెడ్యూల్ జై షా ఐసీసీ ఛైర్మన్ కాకముందే ఫిక్స్ చేశారు. భారత పర్యటనకు వచ్చి టెస్టు సిరీస్‌లో ఓడిన జట్టు పిచ్‌ల గురించి విమర్శిస్తుంది. విదేశాల్లో సిరీస్‌లు ఆడి ఓడిపోయినప్పుడు మాత్రం టీమ్‌ఇండియా ఇలా చేయదు’ అని అశ్విన్ పేర్కొన్నాడు.

# రోహిత్‌ను ప్రశ్నించేందుకు ఆమెకున్న అర్హతలేంటి..?

## భజ్జీ మండిపాటు



**ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సమయంలో టీమిండియా సారథి రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌ను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ మహిళా నేత షామా మొహమ్మద్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ కంగారు జట్టును ఓడించింది. దీంతో మరోసారి కెప్టెన్సీ గురించి ప్రస్తావిస్తూ ఆమె రోహిత్‌పై ప్రశంసలు కురిపించారు. షామా తీరుపై స్పందించిన మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మండిపడ్డారు.**

క్రీడలపై సరైన అవగాహన లేకుండా ఆమె రోహిత్‌పై ఈవిధంగా ఎలా మాట్లాడగలరంటూ భజ్జీ ప్రశ్నించారు. “రోహిత్ శర్మ ఫిట్‌నెస్, సారథ్యం గురించి చర్చించుకునే వ్యక్తులు ఉంటారు. కానీ, అతడి ఫిట్‌నెస్‌ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసిన ఆమెను ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నా. ఆమె బీసీసీఐలో భాగమా..?లేదా ఫిట్‌నెస్‌ను పరిశీలించే ఏదైనా సంస్థలో సభ్యురాలా..? క్రీడల విషయానికి వస్తే అందులో ఆమె సాధించిన విజయాలేంటి..? వీటికి ఆమె సమాధానం చెప్పగలరా..?. ఒక వ్యక్తిని ప్రశ్నించడం ఎంతో సులభం. కానీ, ఇక్కడ ఒక విషయం గమనించాలి. అవతలి వారిపై ఒక వేలు చూపిస్తే అదే సమయంలో.. మిగిలిన నాలుగు వేళ్లు మనల్నే చూపిస్తాయన్న విషయం అర్థం చేసుకోవాలి” అంటూ ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న భజ్జీ.. కాంగ్రెస్ నేతకు గట్టి కౌంటర్ ఇచ్చారు.

### అతడు నిస్వార్థపరుడు..


“దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మైదానంలోకి దిగినప్పుడు ఒక ఆటగాడి పరిస్థితి, అతడు ఎంత ఒత్తిడికి లోనవుతాడనే విషయం మరో క్రికెటర్‌కి మాత్రమే తెలుసు. ఆ ఒత్తిడిని తట్టుకుని జట్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యత అతడిపై ఉంటుంది. అదే సమయంలో అతనూ ఆటపై దృష్టిసారించాల్సి ఉంటుంది. ఇది బయట నుంచి చూసేవారికి ఎలా అర్థం అవుతుంది..?రోహిత్ శర్మ దేశం కోసం ఎంతో శ్రమిస్తాడు. అతడు నిస్వార్థపరుడు. తన ప్రయోజనాల కంటే జట్టుకే ప్రాధాన్యమిస్తాడు. అతడి లాంటి సారథి ఉండడం గొప్ప విషయం” అంటూ ప్రశంసలు కురిపించారు.




# సోనాక్షి సిన్హా 'జటాధర'

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా, టాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర' సినిమాతో నటిగా ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం స్పెషల్ పోస్టర్ విడుదల చేసింది. పాన్ ఇండియా మూవీగా ఈ చిత్రం సిద్ధమవుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతిని పొందుతారు' అని గతంలో ఈ ప్రాజెక్ట్‌ను ఉద్దేశించి సుధీర్ బాబు చెప్పారు.

# వీర ధీర శూరన్ పాట విడుదల




చియాన్ విక్రమ్ కథానాయకుడిగా నటిస్తున్న 62వ చిత్రం 'వీర ధీర శూరన్'. నటి దుషార విజయన్ నాయకిగా నటిస్తున్నారు. ఎస్‌జె సూర్య తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. హెచ్‌ఆర్ పిక్చర్స్ పతాకంపై హెచ్‌ఆర్ రియా శింబు నిర్మిస్తున్నారు. సేతుపతి, చిత్తా చిత్రాల ప్రేమ్ అరుణ్‌కుమార్ కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్స్ కథా చిత్రంగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విక్రమ్ కాళీ అనే గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతాన్ని అందిస్తున్నారు. షఉటింగ్ పూర్తికావటంతో నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. చిత్ర టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్లను ఇటీవల విడుదల చేశారు. ఆది అడి ఆది అనే పల్లవితో సాగే రెండో పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

# 14న కోర్టు చిత్రం విడుదల




కథానాయకుడు నాని నిర్మాతగా వ్యవహరిస్తున్న సినిమా 'కోర్ట్ : స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోంది. హర్ష్‌రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజీ, సాయికుమార్, హర్షవర్ధన్, రోహిణి తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. రామ్ జగదీష్ దర్శకుడు. ఈనెల 14న ఈ సినిమా విడుదల కానుంది. శుక్రవారంనాడు ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. నాని, నాగ్‌అశ్విన్, శివాజీ, నటీనటులు తదితరులు హాజరయ్యారు. నాని సమర్పణలో ప్రశాంత్ తిపిర్నేని నిర్మాత. చట్టంలోని కొన్ని లొసుగుల్ని ఆధారంగా చేసుకొని అమాయకుల్ని న్యాయస్థానంలో దోషులు కొంతమంది నిలబెడుతున్నారు. కేసులూ, అందులోని సెక్షన్లు అర్థంకాక నిర్దోషులు సైతం శిక్షను అనుభవిస్తున్నారు. ఇలాంటి వ్యథలు ఎన్నో ఈ ట్రైలర్‌లో చూపించారు.

# అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' ఫస్ట్ లుక్




నందమూరి కళ్యాణ్ రామ్ నటిస్తున్న తాజా చిత్రం టైటిల్ వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు భారీ స్థాయిలో నిర్మిస్తునారు. మహిళా దినోత్సవం సందర్భంగా, శనివారం ఈ చిత్ర టైటిల్ 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి'గా రివిల్ చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని చిత్రబృందం విడుదలచేసింది. సాయి మంజ్రేకర్ ఈ చిత్రంలో హీరోయిన్. సోహైల్ ఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. తమ్మిరాజు ఎడిటర్. స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా రాశారు. సినిమా ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. మిగిలిన భాగం పూర్తయ్యాక, రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తారని తెలుస్తోంది.

# స్టన్నింగ్..! లుక్‌తో.. అందాల రాక్షసి



గోల్డెన్ కలర్ గౌన్, డీప్ నెక్ డిజైన్, సాలిడ్ ఫిట్‌తో కటౌట్‌గా మెరిసిపోతూ ఫుల్ గ్లామ్ టచ్ ఇచ్చింది.

లావణ్య త్రిపాఠి మరోసారి తన గ్లామర్‌తో నెట్టింట హీట్ పెంచేసింది. మెగా కోడలుగా మారిన తర్వాత ఆమె లైఫ్‌స్టైల్ మరింత హైలైట్ అవుతోంది. రీసెంట్‌గా ఆమె షేర్ చేసిన గోల్డెన్ గౌన్ ఫోటోలు వైరల్‌గా మారాయి. మెరుస్తున్న డిజైనర్ అవుట్‌ఫిట్‌లో స్టన్నింగ్ లుక్‌తో అదరగొట్టిన లావణ్య, తన అందంతో మైమరపించింది. గోల్డెన్ కలర్ గౌన్, డీప్ నెక్ డిజైన్, సాలిడ్ ఫిట్‌తో కటౌట్‌గా మెరిసిపోతూ ఫుల్ గ్లామ్ టచ్ ఇచ్చింది. మెగా ఫ్యామిలీలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత లావణ్య కెరీర్ కాస్త స్లో అయినా, సోషల్ మీడియాలో మాత్రం ట్రెండ్ అవుతూనే ఉంది. వరుణ్ తేజ్‌తో మ్యారేజ్ తర్వాత మరింత బ్యూటీఫుల్ లుక్స్‌తో కనిపిస్తూ, ఫ్యాషన్ గేమ్‌ని ఓ లెవెల్‌కి తీసుకెళ్లింది. తాజా ఫోటోషఉట్‌లో ఆమె క్లాసీ మెకప్, వేవీ హెయిర్‌స్టైల్, స్మోకీ ఐ మేకప్‌తో రెడ్ లిప్‌స్టిక్ టచ్.. ఒక పర్ఫెక్ట్ గ్లామరస్ ఏంజెల్ లా తయారైంది. ఇక ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు, అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'మెగా కోడలు స్టన్నింగ్, గోల్డ్ గర్ల్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవల వెబ్ సిరీస్ 'మిస్ పర్‌ఫెక్ట్'తో ప్రేక్షకులను ఆకట్టుకున్న లావణ్య.. ఇప్పుడు 'సతీ లీలావతి' సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అవుతోంది. భీమిలి కబడ్డీ జట్టు ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీపై మంచి అంచనాలున్నాయి. లావణ్య ఈ మూవీలో తన నటనతో మరోసారి మెప్పించేందుకు రెడీ అవుతోంది. అయితే లావణ్య తాజా గోల్డెన్ లుక్ చూసిన అభిమానులు ఆమె మరింత ఫ్యాషన్ ఫ్రీక్‌గా మారిందని అంటున్నారు. మరి ఈ కొత్త అవతార్‌తో ఆమె సినీ కెరీర్‌కి మళ్లీ జోష్ తెచ్చుకుంటుందా? వెయిట్ చేసి చూడాలి.

**లావణ్యకు వరుస ఆఫర్స్ క్యూ**

%అందాల రాక్షసి లావణ్యకు వరుస ఆఫర్స్ క్యూ లావణ్య త్రిపాఠి కెరీర్‌లో తొలి సినిమా 'అందాల రాక్షసి' పెద్ద విజయాన్ని అందించింది. ఈ సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.తన అభినయంతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న లావణ్యకు అప్పటి నుంచి వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. 'దూసుకెళ్తా, 'భలే భలే మగాడివోయ్', 'సోగ్గాడే చిన్నినాయనా', 'శ్రీరస్తు శుభమస్తు' వంటి హిట్ చిత్రాల్లో నటించి మంచి క్రేజ్ సంపాదించింది.అయితే ఈ సినిమాలన్నీ హిట్ అయినా ఆమె కెరీర్‌కు పెద్ద బ్రేక్ మాత్రం ఇవ్వలేదు.దీంతో లావణ్య కెరీర్ కొంత మందగమనం చెందింది. గత కొంత కాలంగా లావణ్య నుంచి పెద్దగా సినిమాలు రావడం లేదు.2023 నవంబర్ 1న మెగా హీరో వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకున్న తర్వాత ఆమె సినిమాలకు విరామం ఇచ్చింది. వరుణ్ తేజ్ లావణ్య కలిసి 'మిస్టర్', 'అంతరిక్షం' చిత్రాల్లో నటించారు.అయితే ఈ సినిమాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి.'మిస్టర్' సినిమా షఉటింగ్ సమయంలో వరుణ్, లావణ్య మధ్య స్నేహం ఏర్పడింది.క్రమంగా అది ప్రేమగా మారింది.కానీ ఇద్దరూ ఈ విషయం సీక్రెట్‌గా ఉంచారు. చివరికి 2023లో పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు.ప్రస్తుతం లావణ్య సినిమాలకు దూరంగా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆమె తిరిగి వెండితెరపై కనిపిస్తుందా? అన్నది చూడాల్సి ఉంది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339